నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
సోమవారం 6 జనవరి 2025 | 11 పేజీలు



# అను'మతి'లేని వెంచర్లు

- పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న అక్రమ లే అవుట్లు
- లక్షల్లో మున్సిపల్ ఆదాయానికి గండి
- చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు..





**సూర్య మెట్‌పల్లి**

మెట్‌పల్లి మున్సిపల్ పరిధిలో పట్టణ జనాభా విస్తరిస్తున్న నేపథ్యంలో వెంచర్లు పుట్టగొడుగుల్లా పుట్టుకు వస్తున్నాయి. వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చి ప్రభుత్వనికి పన్నులు చెల్లించకుండా భూ యజమానులు వ్యాపారం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా వెంచర్లు ఏర్పాటు చేయడమే కాకుండా ఏకంగా ప్లాట్ల అమ్మకాలను కొనసాగిస్తున్నారు రియల్టర్లు. వాస్తవంగా వ్యవసాయ భూములు ప్లాట్లు గా మార్చాలంటే నాల పర్మిషన్ తప్పనిసరి..కానీ అవేమీ పట్టకుండా కొందరు రియల్టర్లు అక్రమంగా ప్లాట్లు ఏర్పాటు చేస్తున్నారు. దీంతో లక్షల్లో మున్సిపల్ ఆదాయానికి గండి పడుతుంది.

2లో

## అడ్రియాల లాంగ్ వాల్ యంత్రాల

# రూ. 800 కోట్ల మూలధనం తీరిపోయింది

- ఇక ప్రతి ఏటా 18 లక్షల టన్నుల బొగ్గు తీయాలి
- అప్పుడే లాభాల వైపు.... ప్రయాణం
- 15 ఏళ్ల కష్టానికి ఫలితం

2లో

**సూర్య, సెంటినరీ కాలనీ**





## పరిమిషన్ ఉన్నా

# పరేషాన్ చేస్తుర్రు

2లో

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

- కలెక్టర్ అనుమతులు ఖాతరు చేయని వైనం..?
- ఇంటి నిర్మాణానికి మంచి రోజులు ఎన్నడు..?



## ఆక్రమించిన భూములను అప్పగించి

# కేటీఆర్ తన చిత్తశుద్ధిని చాటుకోవాలి

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య సిరిసిల్ల టౌన్**



అక్రమంగా భూములు అక్రమించిన బిఆర్ఎస్ నాయకులే నేరుగా ప్రభుత్వానికి భూములను అప్పగిస్తున్నారని,అక్రమంగా నిర్మించిన తెలంగాణ భవనములు ప్రభుత్వానికి అప్పగించి కేటీఆర్ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని(మిగతా 2లో)

# అను 'మతి'లేని వెంచర్లు..!



**సూర్య, మెట్‌పల్లి**

నిబంధనలకు తూట్లు పొడుస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారుల అక్రమాలకు అడ్డు అదుపు లేకుండాపోతోంది. దీనిని అరికట్టాల్సిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. పట్టణ శివారులోని వ్యవసాయ భూములపై రియల్ ఎస్టేట్ వ్యాపారుల కన్ను పడడంతో కొనుగోలుదారులకు అరచేతిలో స్వర్గం చూపిస్తున్నారు. అందమైన బ్రోచర్లను తయారుచేసి లక్కీడ్రా రూపంలో కొనుగోలు చేయవచ్చు అంటూ ఆశలు రేపుతున్నారు.నిబంధనలను ఖాతరు చేయకుండా వ్యవసాయ భూముల్లో ప్లాటింగ్ చేసి డిటిసిపి అనుమతితో వెంచర్ వేశామని చెబుతూ కొనుగోలుదారులకు నమ్మబలుకుతున్నారు అక్రమ లే అవుట్లు లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని చెబుతున్న ఉన్నతాధికారుల ఆదేశాలు బేకాతర్ అవుతున్నాయి.

### వ్యవసాయ భూముల్లో అక్రమ లే అవుట్లు...

పట్టణంలో విలీనమైన గ్రామాలతో పాటు పట్టణంలోని పెద్దమ్మ గుడి వెనకాల, సాయిబాబా ఆలయం ముందు, వెంకట్రావ్ పేట్ చిలుకల చిన్నమ్మ ఆలయం,వెల్లుల్ల రోడ్, అభయహస్త హనుమాన్, సాయికృష్ణ థియేటర్ వెనుక హనుమాన్ నగర్, తొమ్మిదవ వార్డు కాలువ వద్ద వ్యవసాయ భూములను చదును చేసి కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమ లే అవుట్ లతో వెంచర్ లు ఏర్పాటు చేస్తున్నారు. పలువురు రియల్ ఎస్టేట్ వ్యాపారులు సాయిబాబా ఆలయం ముందు, పెద్దమ్మ దేవాలయం వెనుక నిబంధనలకు విరుద్ధంగా వెంచర్ ఏర్పాటు చేసి అక్రమంగా ప్లాట్లు ఏర్పాటు చేసినట్లు తెలుస్తుంది. సదరు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అధికార పార్టీకి చెందిన, ప్రతిపక్షాల రాజకీయ అండదండలు ఉండడంతో అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకవడం లేదని బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

### అనుమతి పొందడం ఇలా..

నిబంధనల ప్రకారం వ్యవసాయ భూమిలో లేఅవుట్ చేయాలంటే మొదట భూమి విలువలో మూడు శాతం రుసుము రెవెన్యూ శాఖకు చెల్లించి నాలా(వ్యవసాయేతర భూమి)గా మార్చుకోవాలి. తర్వాత డీటీసీపీ నుంచి అనుమతులు పొంది లేఅవుట్లు వేసుకోవాలి. ప్రజావసరాల నిమిత్తం లేఅవుట్ లో 30 అడుగుల రహదారులు, వీధి దీపాల ఏర్పాటు, నీటి ట్యాంకు, మురుగు కాలువల నిర్మాణాలు నిర్వాహకులే చేపట్టాల్సి ఉంటుంది. అయితే మెట్‌పల్లి మున్సిపల్ పరిధిలో ఆయా ప్రాంతాల్లో విరుద్ధంగా లేఅవుట్లు ఏర్పాటు చేశారు.

### లక్షల ఆదాయానికి గండి...

అయితే ఎటువంటి అనుమతులు లేకుండా వెలుస్తున్న ఈ అక్రమ వెంచర్ల తో మున్సిపల్ అధికారుల జేబులు నిండుతున్న ప్రభుత్వ ఆదాయానికి మాత్రం లక్షల్లో గండి పడుతుందని చెప్పవచ్చు. కొందరు రియల్టర్లు అక్రమ వెంచర్ల ఏర్పాటు కోసం మున్సిపల్ అధికారులకు ముడుపులు ఇచ్చినట్లు బహిరంగంగానే చెబుతున్నారు సమాచారం.ఎకరాల కొద్దీ వ్యవసాయ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమంగా ప్లాట్లుగా మారుస్తున్న రియల్టర్లు ఇస్తున్న ఆమ్యామ్యాలకు ఆశపడి నిబంధనలకు పూర్తిగా నీళ్లోదిలేస్తున్నారని విమర్శలు మున్సిపల్ అధికారులపై వినిపిస్తున్నాయి.

## అడ్రియాల లాంగ్ వాల్ యంత్రాల

# రూ. 800 కోట్ల మూలధనం తీరిపోయింది

**సూర్య, సెంటినరీ కాలనీ**

దేశంలోనే అతి పెద్ద గనిగా పేరొందిన అడ్రియాల గనిలో అత్యాధునిక లాంగ్ వాల్ యంత్రాలకు చెందిన రూ.800 కోట్ల మూలధనం తీరిపోయింది. నో ప్రాఫిట్ - నో లాస్ కు చేరింది. సింగరేణి సంస్థ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ గనిని 2008-09 లో ప్రారంభించి, 2014-15 లో ఉత్పత్తి ప్రారంభించింది. ప్రకృతికి విరుద్ధంగా భూగర్భ గనులు 0-300 మీటర్ల లోతు వరకే బొగ్గు తీస్తారని విషయం మనందరికీ తెలిసిందే. కానీ ఈ గని ఓసీపీ-2 ప్రాజెక్ట్ క్వారీలో 120 మీటర్ల లోతుల్లో 5 పంచ్ ఎంట్రీల (సొరంగాలు)లు తవ్వి ప్రారంభించారు. ఇంకో విషయం ఏమిటంటే 300 - 800 మీటర్ల లోతుల్లోంచి బొగ్గు తీస్తారు. 'ధైర్య సాహసే లక్ష్మీ' అన్న విధంగా సింగరేణి యజమాన్యం ఈ గని నిర్మాణంలో సాహసం చేసి రూ.1250 కోట్లు గని నిర్మాణంకు అప్పులు తెచ్చి ఖర్చు పెట్టింది. ముఖ్యంగా ఈ గనిలో అత్యాధునిక టెక్నాలజీ కలిగిన జర్మనీ దేశం కు చెందిన క్యాటర్ ఫిల్లర్ లాంగ్ వాల్ యంత్రాలను కొనుగోలు చేశారు. ప్రతినిత్యం ఛాలెంజ్ గా పని చేస్తున్న అధికారులు, సూపర్వైజర్లు, కార్మికులు ఎట్టకేలకు సక్సెస్ అయ్యారు. ఎన్నో విమర్శలు ఎదుర్కొన్న సింగరేణి యాజమాన్యం 2023 - 2024 వ ఆర్థిక సంవత్సరంలో లాంగ్ వాల్ యంత్రాలైన అయిన షేరర్, ఏ.ఎఫ్.సి, బి.ఎస్.ఎల్, 145 హైడ్రాలిక్ చాక్ లు, ఇతర యంత్రాల పైన తెచ్చిన అప్పు పై మూలధనం పూర్తిగా తీరిపోయింది. ఈ యంత్రాల ద్వారా 2015 - 2016 లో 21 లక్షల టన్నులకు,18.51 లక్షల టన్నులతో 88 శాతం, 2019-20 లో 22 లక్షల టన్నులకు 20.60 లక్షల టన్నులతో 103 శాతం, 2022-23 లో 21.30 లక్షల టన్నులకు, 17 లక్షల





టన్నులతో 80 శాతం, 2023 -24 లో 17.30 లక్షల టన్నులకు, 14.70 లక్షల టన్నులతో 85 శాతం సాధించారు. ఇక ఇక్కడ మనం గమనించ వలసిన విషయం ఏమిటంటే ఇకను ఒడి ప్రతి సంవత్సరం 18 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధిస్తే, ఇక ఈ గని లాభాలు బాట పడుతుందని చెప్పవచ్చు. ఈ గనిలో 2000 మంది ఉద్యోగులు పనిచేస్తూ ఉండగా, ప్రతినెల సుమారు రూ.25 కోట్ల జీత భత్యం కింద చెల్లిస్తారు. ఈ గనిలో 1 సీము లో 3 పానెల్స్ నుండి 9.9 మిలియన్ టన్నుల బొగ్గు తీశారు. 4 వ ప్యానల్ మే నెల లో ప్రారంభమవుతుంది. ఇందులో జీ-11 గ్రేడ్ బొగ్గు ఉత్పత్తి అవుతుందగా, ఒక టన్నుకు రూ.3540లు చెల్లిస్తారు. మరికొన్ని నెలలలో 3 సీమ్ పనులు ప్రారంభిస్తారు. ఇందులో జీ-10 గ్రేడ్ బొగ్గు ఉండగా, టన్నుకు బొగ్గు రూ. 4080/- చెల్లిస్తారు. 3 సీమ్ లో నాలుగు ప్యానెల్స్ ఉండగా, 36 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయి. ఇక భవిష్యత్తులో ఫోర్త్ సీమ్ లో 15.50 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉండగా, ఇందులో %+%-7 లేదా 8 వ గ్రేడ్ బొగ్గు ఉత్పత్తి అవుతుంది. దీనికి టన్నుకు రూ.5130/-లు చెల్లిస్తారు. రాబోయే కాలంలో రూ.122 కోట్లతో రోడ్ హైడర్స్, కంటిన్యూ మైనర్ యంత్రాల ప్రవేశపెట్టనున్నారు. ఇలా అనేక యంత్రాలతో రాబోయే కాలంలో ప్రతి ఏటా 18 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేస్తే, ఈ గని లాభాల వైపు ప్రయాణిస్తుందని చెప్పవచ్చు.

### అడ్రియాల గని పై ప్రత్యేక దృష్టి :-

**- ఎన్.బలరాం నాయక్,సీఎండీ**

దేశంలోనే అతిపెద్ద గని పై ప్రత్యేక దృష్టి సారించాం, అన్ని గనుల కన్నా భిన్నంగా ఈ గని ఉంటుంది. ఎన్నో కష్టాలతో బొగ్గు ఉత్పత్తి సాధిస్తున్నారు. భారీ టెక్నాలజీ ఇందులో ఉంది. ఉద్యోగులందరికీ సౌకర్యాల కోసం గనిలో కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్నాం. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధిస్తున్నారు. ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు... అభినందనలు.

### కష్టాలను అధిగమించడమే గొప్పతనం:-

**-జీ.వెంకటేశ్వర్ రెడ్డి,డైరెక్టర్(పా)**

అడ్రియాల గని అంటేనే అదో ప్రత్యేకత గని. ఈ గనిలో పనిచేసే ప్రతి ఒక్కరి కష్టం తెలుసు. కష్టాలను అధిగమిస్తూనే రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిని సాధిస్తున్నారు. ఎట్టకేలకు భారీ యంత్రాల మూలధనం ను పూడ్చారు. ఇదొక గొప్పతనంగా చెప్పవచ్చు.

### నష్టాలను పూడ్చడంలో ఉద్యోగుల పాత్ర ఎంతో ఉంది:-

**- జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు**

అడ్రియాల గనిలో యంత్రాలు కొనుటకు రూ. 800 కోట్లు మూలధనం తీరిపోయింది. నో ప్రాఫిట్- నో లాస్ కిందకి చేరింది. ఈ గని పై ఎన్నో ఆశలు పెట్టుకుంది. ఆశాజనకంగా ఊహించుకున్న ఈ గనిలో ఎన్నో ఆటు పోట్లు వచ్చాయి. ఉద్యోగులందరూ బాసటగా నిలిచారు. యుద్ధ సైనికులు లాగా ప్రతిరోజు బొగ్గు ఉత్పత్తికి పోరాటం చేశారు. అందరికీ అభినందనలు. ఉత్పత్తి పోరాటం రక్షణతో కొనసాగిద్దాం.

### యంత్రాల రూ.800 కోట్ల మూలధనమును పూడ్చాం:-

**- ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వరరావు**

అడ్రియాల గని అంటే దేశంలో తెలియని వారు లేరు. 300 -800 మీటర్ల లోతుల్లోంచి బొగ్గు తీయడం అంటే ఇదో బ్రహ్మ విద్య. అయినా ఉద్యోగులందరూ పోరాట ఫలితంగా రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించారు. దీనికి లాంగ్ వాల్ యంత్రాల మూలధనం అప్పు రూ.800 కోట్లు తీర్చాం.ఇక ప్రతి ఏటా 18 లక్షల టన్నుల బొగ్గు తీద్దాం. అప్పుడు లాభాల వైపు ప్రయాణించేలా ప్రతి ఒక్కరి కృషి చెయ్యాలి. ఈ గని అభివృద్ధిలో యజమాన్యం, ఉన్నతాధికారులు, ప్రతి అధికారి, సూపర్వైజర్, కార్మికుని కృషి ఉంది అని సగర్వంగా చెప్పుకోవచ్చు.

# పరిమిషన్ ఉన్నా పరేషాన్ చేస్తుర్రు

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

తన ఇంటి నిర్మాణానికి అనుమతులు ఉన్నప్పటికీ కావాలనే కొంతమంది అధికారులు మరికొందరు వ్యక్తులు కలిసి ఇంటి నిర్మాణాన్ని అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ ఓ బాధితుడు సోషల్ మీడియా వేదికగా విడుదల చేసిన వీడియో చర్చనీయాంశంగా మారింది. బాధితుడు తెలిపిన వివరాల మేరకు ఎల్లారెడ్డి పేట మండల కేంద్రం లో ఓ వర్గానికి చెందిన కొందరు పదే పదే తమ ఇంటి నిర్మాణాన్ని నిలిపివేస్తూ తమను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, దానికి అధికారులు వత్తాసు పలుకుతున్నారని బాధితులు ప్రమీల సత్యనారాయణలు వాపోతున్నారు. శ్రీరా మోజు సత్యనారాయణ ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో1997లో 171 స్థలం తన భార్య ప్రేమల పేరిట కొనుగోలు చేసి 2021 లో ఇంటి పర్మిషన్ తీసుకున్నాడు. ఒక్క వర్గానికి కొందరు ఆ స్థలం తమదని ఇంటి నిర్మాణాన్ని నిలిపివేయాలని అడ్డుకోవడంతో ఖంగు తిన్నాడు. ఎదుటి వారి వద్ద ఉన్న ఇంటి స్థలం పత్రాలు చూపించాలని కోరగా వారి వద్ద సరైన పత్రాలు లేకపోవడం వల్ల తన ఇంటి నిర్మాణాన్ని 2024 లో మొదలు పెట్టగా తనను కొంత మంది అడ్డుకోగా వారిపై పోలీసుల కు ఫిర్యాదు చేయగా 9మందిపై కేసు నమోదు అయ్యిందన్నారు. జరిగిన విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా ఇరువర్గాలను పిలిపించి ప్రమీల ఇంటి స్థలాలు సరిగ్గా ఉన్నాయని తాము ఇంటి నిర్మాణాన్ని నిర్మించుకోవచ్చని ఆర్డర్ కాపీ ఇచ్చారని పేర్కొన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు తాను ఇంటి నిర్మాణాన్ని చేపట్టి రెండు వారాలు కాగా, ఇంతలో అధికారులు తమ ఇంటి నిర్మాణా న్ని చేపట్టద్దని అడ్డుకున్నారని తెలిపాడు. కలెక్టర్ ఆర్డర్ కాపీ చూపినా తమకేమీ పట్టింపు లేనట్లు వ్యవహరించారన్నాడు. చేసేదేమీ లేక సోషల్ మీడియా ద్వారా తమ గోడును వెళ్లబోసుకుంటున్నానని, తన ఇంటి నిర్మాణాన్ని అడ్డుకుంటున్న అధికారులపై కలెక్టర్ చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని సోషల్ మీడియా ద్వారా వేడుకున్నాడు. ఇట్టి విషయం ఒపై ఎంపీఓ రాజును వివరణ కోరగా వివాదం పరిష్కారం అయ్యేంత వరకు నిర్మాణాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలని సూచించినట్లు తెలిపారు. కలెక్టర్ ఆదేశాలకు లోబడి సమగ్ర విచారణ చేపడతామని తెలిపారు.

# ఆక్రమించిన భూములను అప్పగించి కేటీఆర్ తన చిత్తశుద్ధిని చాటుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)



ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు.సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సిరిసిల్లలో భూకుంభకోణం జరిగినట్లు వార్తాపత్రికల్లో ప్రచురితం అవుతుంటే కేటీఆర్ మాత్రం వాటిని కప్పిపుచ్చేకునే ప్రయత్నం చేశాడని ఆరోపించారు.భూ కబ్జాలకు పాల్పడ్డ వారిపై కేసులు నమోదు చేస్తుంటే కేటీఆర్ మాత్రం వారికి లాయర్లను నియమిస్తామని చెప్పడం తను చేసిన తప్పును పరోక్షంగా ఒప్పుకుంటున్నాడని అన్నారు.పదేళ్ల పాలనలో నేను పట్టణాన్ని చూసుకుంటా మీరు పల్లెల్లో చూసుకోండి అంటూ కేటీఆర్ తన అన్యాయాలను ప్రోత్సహించినాడని ఆరోపించారు.కబ్జాకు గురైన రెండు వేల ఎకరాలను ఇప్పటికే 250 ఎకరాలు ప్రభుత్వం స్వాధీనం చేస్తుందని,కేటీఆర్ ఎప్పుడు మాట్లాడిన బూతులు మాట్లాడడం తప్ప సబ్జెక్టును మైమరిపించడం తప్ప చేసిందేమీ లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కష్టపడి పదవిలోకి వచ్చాడని దీనిని జీర్ణించుకోలేక బిఆర్ఎస్ నాయకులు ఇష్టం వచ్చినట్లు దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.కెసిఆర్ తాటాకు చప్పుళ్లకు భయపడే వాళ్ళు ఎవ్వరూ లేరని,దేశ పౌరుడు కాని వారిని కూడా అధికారంలో కూర్చోబెట్టిన చరిత్ర బి.ఆర్.ఎస్ వాళ్లది అన్నారు. ప్రజల్ని తప్పుదోవ పట్టించే విధంగా బిఆర్ఎస్ నాయకులు వ్యవహరిస్తు న్నారని,కేటీఆర్ చీటికి మాటికి సిరిసిల్లకు వచ్చి మా నాయకులను విమర్శిస్తే ఊరుకునే ప్రసక్తి లేదన్నారు. సిరిసిల్లలో భూ కుంభకోణం జరిగింది కాబట్టే ప్రభుత్వం విచారణ చేపట్టిందని,అనర్హుల భూముల్ని మాత్రం ప్రభుత్వం స్వాధీనం చేసుకొని వారిపై చట్ట పరంగా చర్య తీసుకుంటుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్,పిసిసి కార్యవర్గ సభ్యులు సంగీతం శ్రీనివాస్,మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప రెడ్డి,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆకునూరు బాలరాజు,గడ్డం నరసయ్య,కత్తెర దేవదాస్,గోలి వెంకటరమణ, సూర దేవరాజు,కాముని వనిత తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రికి వైభవంగా నిర్వహించాలి

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య వేములవాడ:**

రాజన్న ఆలయ అభివృద్ధిపై దేవాదాయ శాఖ కమిషనర్ తో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చర్చించారు.దేవాదాయ శాఖ కమిషనర్ ఇ. శ్రీధర్ స్వామి దర్శనము నకు వేములవాడ వచ్చిన సందర్భంగా కమిషనర్ ను ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ కలిసి రాజన్న ఆలయ అభివృద్ధి గురించి, ఇటీవల వీటీడీఏ సమావేశంలోని పలు అంశాలపై చర్చించారు.రాబోవు మహాశివరాత్రి జాతర వైభవంగా నిర్వహించాలని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు.వారి వెంట ఆలయ ఈవో వినోద్ రెడ్డి, ఏఈఓ శ్రవణ్ కుమార్, పర్యవేక్షకులు వెంకట ప్రసాద్, కూరగాయల శ్రీనివాస్ ఉన్నారు.



## - భీమేశ్వరాలయంలో ప్రభుత్వ విప్ ఆది ప్రత్యేక పూజలు

వేములవాడ పట్టణంలోని భీమేశ్వర ఆలయంలో శ్రీ మన్యుసూక్త సహిత శత రుద్రాభిషేకం హవనమ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. దీనికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హాజరై, వేములవాడ బ్రాహ్మణ భాగ్యనగర సమితి నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం స్వామివారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## రాజన్న సేవలో దేవాదాయ శాఖ కమిషనర్ ఇ శ్రీధర్

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని ఆదివారం దేవాదాయ శాఖ కమిషనర్ ఇ శ్రీధర్ దర్శించు కున్నారు.కమిషనర్ దంపతులకు ఆలయ సంప్రదాయం ప్రాకారం అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కోడె మొక్కు చెల్లించుకు న్నారు.స్వామి వారి కల్యాణ మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వాదం చేసిన పిదప ఈఓ కె వినోద్ రెడ్డి కమిషనర్ దంపతులకు శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఈఈ రాజేష్, డిఈ మహిపాల్ రెడ్డి, ఏఈఓ జి శ్రావణ్, ఆలయ పర్యవేక్షకులు తిరుపతిరావు, వెంకట ప్రసాద్, ఇన్స్పెక్టర్ రాజేందర్, శ్రీకాంతచారి, సింహాచారి, ఆలయ సిబ్బంది ఉన్నారు.

## వాలీబాల్ టోర్నమెంట్ ఆహ్వానం

**సూర్య వేములవాడ**



వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని శాత్రాజుపల్లిలో జనవరి 12వ తేదీన స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడం, సంక్రాంతి సెలవులను యువకులు సద్వినియోగం చేసుకోవడానికి జనవరి 12, 13 తేదీలలో రెండు రోజులు యువకులకు ఉమ్మడి జిల్లా స్థాయిలో వాలీబాల్ టోర్నమెంటు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సంగ స్వామి యాదవ్ తెలియజేశాడు.ఈ సందర్భంగా సంఘ స్వామి యాదవ్ మాట్లాడుతూ "యువకులు క్రీడల్లో రాణించి ఆత్మవిశ్వాసంతో జీవితంలో ఉన్నతంగా ఎదిగి గ్రామానికి తద్వారా దేశానికి మంచి పేరు తీసుకురావాలని, దేశ భవిష్యత్తు యువకుల చేతుల్లోనే ఉంటుందని పేర్కొన్నారు. యువకులు పెడదారి పట్టకుండా వ్యసనాలకు లోను కాకుండా ఆదర్శంగా నిలవాలని, టోర్నమెంట్ ప్రథమ స్థాన విజేత జట్టుకు రూ. 15000, రెండో స్థానం పొందిన జట్టుకు రూ.10000, మూడో స్థానం పొందిన జట్టుకు రూ.6000, 4వ స్థానం పొందిన జట్టుకు రూ.4000 ప్రోత్సాహ బహుమతులు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కాబట్టి వాలీబాల్ టోర్నమెంట్ లో పాల్గొనే క్రీడా జట్ల వారు టోర్నమెంట్ నిర్వహణ బాధ్యులు సంగ స్వామి యాదవ్ సెల్ నెం.9133653345, శ్రీనివాస్ సెల్: 90106104435, ప్రశాంత్ సెల్:7989086749లను . సంప్రదించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గుండా గోవిందంరెడ్డి, బూర సదానందం, వికృర్తి లక్ష్మీనారాయణ, వనపర్తి మల్లేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగంపల్లి కిరణ్, స్తంభంపల్లి తిరుపతి, చందనం శ్రీనివాస్, సంతోష్, జగన్, మహేందర్, వాలీబాల్ క్రీడాకారులు వెళ్ల ప్రకాష్ పొన్నాల శ్రీనివాస్, రేగుల రాజు, క్రీడాభిమానులు, యువకులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో 32 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల జిల్లా నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డి హాజరయ్యారు. అనంతరం వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మండల కేంద్రానికి ఒక అంబులెన్సు మంజూరు చేసినట్లు వారు తెలిపారు అలాగే మండలకే మారుమూల మండలానికి పది సంవత్సరాలు అధికారంలో ఉన్న ఎమ్మెల్యే కేటీఆర్ మండల కేంద్రానికి ప్రభుత్వ హాస్పిటల్ ఏర్పాటు చేయలేదని అన్నారు కానీ కాంగ్రెస్ పార్టీ హయాంలో మరికొద్ది రోజుల్లో ప్రభుత్వ ఆస్పిటల్ మరియు అది నిర్మించే వరకు కిరాయికి తీసుకొని హాస్పిటల్ నడిపించనున్నట్లు కేకే మహేందర్ రెడ్డి అన్నారు. కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని అన్నారు మాకు మాట్లాడరాదా సంస్కృతి సంప్రదాయాలు ఉన్నాయి కాబట్టే మేము అలా మాట్లాడమని అన్నారు. అధికారంలో ఉన్న లేకున్నా నెల ఆ రెండు నెలలకు ఒకసారి వచ్చి చూసుకోవడం కాదు ప్రజల మధ్యలో ఉండి ప్రజా సమస్యలను తెలుసుకొని ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ రాముల నాయక్ ,డైరెక్టర్లు చంద్రమౌళి, తుడుం రవీందర్, నందగిరి శ్రీనివాస్, సీనియర్ నాయకులు బానోత్ రాజు నాయక్, గజన్ లాల్, కాంతయ్య, దేశరాజు కుమార్, మాజీ సర్పంచ్ దినకర్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు హరిలాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బొంగు తిరుపతి యాదవ్ ,కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షుడు రాకేష్ గౌడ్, సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, మడేపెల్లి రవి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గాలిపల్లి శ్రీ సాయి స్కూల్ విద్యార్థులకు కరాటేలో పథకాలు

**సూర్య. ఇల్లంతకుంట**



మండలం లోని గాలిపల్లి శ్రీ సాయి స్కూల్ విద్యార్థులు కరాటే లో పథకాలు సాధించారు.ఆదివారం వరంగల్ జిల్లా లోని పరకాలలో రాజీవ్ గాంధీ మెమోరియల్ నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్ స్టేడియంలో నిర్వహించిన రాజీవ్ గాంధీ మెమోరియల్ నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ లో శ్రీ సాయి విద్యానికేతన్ హై స్కూల్ లో చదువుతున్న విద్యార్థులు పథకాలు సాధించారు.జి. దుర్గ గోల్డ్ మెడల్, జె. దినేష్ కు సిల్వర్ మెడల్,ఎండి సుహాన్ అలీ, కే ప్రనవ్ లకు బ్రోంజ్ మెడల్ సాదించారు.ఈ సందర్భంగా ఆవిద్యార్థులకు కరస్పాండెంట్ సుదగోని రమేశ్,ప్రిన్సిపల్ కళ్యాణి, కరాటే మాస్టర్ శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

## అడవిపదిర గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం అడవిపదిర గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్ర హాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి విమల అక్క స్కైలాబ్ తో కలిసి విగ్రహాన్ని ఆవిష్కరించి ఆయన విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ. అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని కొనియాడారు అనంతరం గ్రామస్తులు మా గ్రామానికి బ్రిడ్జి నిర్మాణం పను లు జరిగాయి మధ్యలోనే ఆగిపోయాయి కాంట్రా క్టర్ ని అడిగితే నాకు బిల్లు రాలేదు అని చెప్ప డంతో కేకే మహేందర్ రెడ్డి త్వరలో పూర్తి అయ్యేలా చూస్తామని అన్నారు అలాగే సిసి రోడ్లు కూడా నిర్మాణం చేస్తామని అన్నారు. ఈ కార్యక్ర మంలో గ్రామస్తులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి, విమల అక్క, స్కైలాబ్, బిజెపి జిల్లా కార్యదర్శి రెడ్డబోయిన గోపి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పని శివరామకృష్ణ ,అడవి పదిర గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల సాగర్, ఏఎంసీ చైర్మన్ రాముల నాయక్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, బిజెపి మండలా ధ్యక్షుడు గునుకుల దేవేందర్ రెడ్డి, బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్ నాయక్, గ్రామస్తులు ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు

**- ముస్తఫా నగర్ గ్రామ శివారులో ఘటన..**

**- ఇద్దరి పరిస్థితి విషమం.. ఆస్పత్రికి తరలింపు.**

**సూర్య గంభీరావుపేట**



కారు చెట్టుకు ఢీకొన్న ఘటనలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన ఆదివారం సాయంత్రం గంభీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికు లు తెలిపిన వివరాల ప్రకారం గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామానికి చెందిన కలకుంట్ల నవీన్ అల్లెపు లక్ష్మీనర్సు లు దమ్మన్నపేట పెద్దమ్మ స్టేజి నుండి లింగన్నపేట గ్రామానికి వస్తుండగా ఆదివారం సాయంత్రం గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామ శివారులో కారు చెట్టును ఢీ కొట్టింది. కారులో ఉన్న ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. నవీన్ లక్ష్మీనర్సు పరిస్థితి విషమంగా ఉండడంతో స్థానికులు వెంటనే సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## ఆరేపల్లే రెడ్డి సంఘం అధ్యక్షులుగా గ్రామంలో నూతనంగా రెడ్డి సంఘం కొండాల్ రెడ్డి

**సూర్య. ఇల్లంతకుంట**



మండలంలోని అరేపల్లే గ్రామ రెడ్డి సంఘం నూతన అధ్యక్షులు గా గడ్డం కొండాల్ రెడ్డి ఏకగ్రీ వంగాఎన్నికయ్యారు. ఆదివారం గ్రామంలో రెడ్డి సంఘం నూతన అధ్యక్ష,కార్యవర్గ ఎన్నికలు సభ్యులు జరుపు కున్నారు.ఉపాధ్యక్షులుగా చింతలపల్లి మోహన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా తీపి రెడ్డి తిరుపతి రెడ్డి, కోశాధికారిగా కూస పవన్ రెడ్డి లు కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్షున్ని శాలువా తో సన్మానించారు.

# అభిమానాన్ని మించిన హోదా లేదు

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా అంటే జీవన్ రెడ్డి అనేంతగా జగిత్యాలను అభివృద్ధి చేసిన జీవన్ రెడ్డి 74వ జన్మదినాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపేందుకు జగిత్యాల జిల్లా నలుమూలలా నుండి జీవన్ రెడ్డి అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తరలి వచ్చారు. జగిత్యాల పట్టణం లో జీవన్ రెడ్డి జన్మదిన వేడుకల ఫ్లెక్సీలు రోడ్డుకు ఇరువైపులా హోర్డింగులతో నిండిపోయాయి.పూల బోకెలు అందజేసి ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. జీవన్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలతో జగిత్యాల జిల్లా వ్యాప్తంగా అభిమానుల కోలాహలం నెలకొంది.జగిత్యాల జిల్లా కేంద్రంతో పాటు జగిత్యాల, సారంగాపూర్, బీర్పూర్, రాయికల్ మండలాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, జీవన్ రెడ్డి అభిమానులు కేకులు కట్ చేసి, జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఉదయమే జీవన్ రెడ్డి



ఇంటికి తరలివచ్చి, శుభాకాంక్షలు తెలిపారు. జీవన్ రెడ్డి జన్మ దిన వేడుకల్లో పాల్గొన్నారు. జీవన్ రెడ్డి వెంట ఉంటామాని, జీవన్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని ముక్తకంఠంతో నిందించారు. జీవన్ రెడ్డి 74వ జన్మదిన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఉదయం జంబి గద్దె హనుమాన్ ఆలయంలో పూజలు చేశారు. అనంతరం శ్రీ కోదండ సీతారామ చంద్ర స్వామి ఆలయంలో, మార్కండేయ దేవాలయంలో జీవన్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.

**గజమాలతో సత్కారం**

జీవన్ రెడ్డి 74 వ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని రజనీ కాంత్ భారీ గజమాల తీసుకు రాగా, క్రేన్ సాయం తో భారీ గజ మాలతో, అభిమానుల కేరింతలు, డీ జీ పాటల మధ్య జీవన్ రెడ్డి నీ ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల అంటే జీవన్ రెడ్డి జీవన్ రెడ్డి అంటే జగిత్యాల అనే విధంగా అభివృద్ధి చేసినవ్యవసాయ కలశాల, న్యా క్ శిక్షణ కేంద్రం, మహిళా డిగ్రీ కలశాల, జేఎంటీయు ఇంజినీరింగ్ కలశాల ఏర్పాటు చేసిన.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ భూములను కంచేలా పరిరక్షిస్తే నేడు జిల్లా ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించినారు.దేవాలయాల భూములు అన్యాక్రాంతం కాకుండా రక్షించిన.జగిత్యాల జిల్లా లోని ప్రతి పల్లె పల్లె కు తారు రోడ్డు వేసిన.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నిత్యం తాగు నీరు అందించిన ఏకైక మున్సిపాలిటీ జగిత్యాల నిలిపాను, జీవిత చివరి అంకం వరకు ప్రజలకు సేవలు అందిస్తా అని జీవన్ రెడ్డి అన్నారు.

## 7న కొడిమ్యాల మండలం లో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి పర్యటన

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రము లో ఆదివారం వివిఎన్ఆర్ టీ%శీ% సభ్యులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జనవరి 7న కొడిమ్యాల మండలం లో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్ధి ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు అధినేత నరేందర్ రెడ్డి పర్యటిస్తారని తెలిపారు. నమిలికొండ నుండి భారీ బైక్ ర్యాలితో ప్రారంభమై శ్రీరాములపల్లి తిప్పాయపల్లి నల్లగొండ చెప్యాల పూడూరు కొడిమ్యాల గ్రామాలలో పర్యటిస్తారని అనంతరం పట్టభద్రులతో ఆత్మీయ సమావేశం జరుగుతుంది అని పట్టభద్రులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కొడిమ్యాల వాసిగా నరేందర్ రెడ్డి భవిష్యత్తు లో ఈ ప్రాంత అభివృద్ధి కి దోహద పడుతారు అని చెప్పారు.మండలంలోని మాజీ ప్రజాప్రతినిధులు కుల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ప్రతి ఒక్కరు సహకరించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో వివిఎన్ఆర్ టీ%శీ% సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ ప్రకృతి శక్తి స్వరూపిణి

**- బ్రహ్మశ్రీ గర్రెపల్లి మహేశ్వరశర్మ**

**సూర్య- కోరుట్ల**

స్త్రీ ప్రకృతిని నడిపించే పంచ శక్తులకు మూలమని బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ అన్నారు. కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో 'అష్టాదశ పురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞం'లో భాగంగా శనివారం బ్రహ్మవైవర్త పురాణ సప్తాహ ప్రవచనం భక్తులను ఆకట్టుకుంది. పంచభూతాలు ఏ విధంగా సృష్టిని నడిపిస్తున్నాయో, ఆ పంచ శక్తులను ఇచ్చేటువంటి మాతృశక్తి స్త్రీ మూర్తిలోనే దాగుందన్నారు. భగవంతుడు మూల ప్రకృతిని 5 శక్తులుగా విభజించి పంచ మాతృకలుగా సృష్టించాడన్నారు. ప్రపంచంలో స్త్రీని శక్తి స్వరూపినిగా గౌరవించి, ఆరా ధించే సంస్కృతి కేవలం మన భారతదేశంలోనే ఉందన్నారు. 'యత్ర నార్యాంతు పూజ్యంతే, తత్ర రమంతి దేవతాః' అనే ఆర్యోక్తి ఆధారంగా సనాతన భారత ధర్మం ప్రతి కాలంలో స్త్రీని గౌరవించిదన్నారు. మానవ జీవన వికాసానికి స్త్రీమూర్తే ఆధారమని, కుటుంబం సక్రమంగా నడవాలంటే స్త్రీ మూర్తి మార్గమని మహేశ్వరశర్మ పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్, ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ, కోశాధికారి రేగుంట రాజారాం, కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్, కన్వీనర్ మోటూరి రాజేంద్రప్రసాద్, నిర్వాహకులు డాక్టర్ వేముల ప్రభాకర్, వనపర్తి చంద్రం, భోగ శ్రీధర్, మంచాల రాజలింగం, దొంతుల సుందరవరదరాజన్, వడ్నాల రామారావు, భానుమూర్తి, మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్

**సూర్య మల్యాల**



తెలంగాణా లో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఇవ్వని హామీలు లేదని బిజెపి జిల్లా అధికారి ప్రతినిధి మర్రిపల్లి సత్యం అన్నారు ఆదివారం మల్యాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చీటింగ్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు రైతు భరోసా ఎకరానికి ఏడాదికి పదిహేను వేలని రెండు పంటలు గడిచిన ఇవ్వకపోవడం రెండు లక్షలు రుణమాఫీ చేయకపోవడం క్వింటాలుకు 500 బోనస్ అంటూ బోగస్ మాటలు చెప్పి రైతులను మోసం చేశారని అన్నారు.జనవరి 26 నాడు ఇస్తామన్న రైతుభరోసా రెండు పంటలవి కలిపి ఇవ్వాలని అన్నారు. ఏడాది కాలంలో 300 మందికి పైగా రైతులు చనిపోతే ఒక్కరికి కూడా రైతు బీమా ఎందుకు ఇవ్వలేదని అన్నారు.గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాల కింద 500కే సిలిండర్ అని 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు 2500 నగదు బ్యాంకు ఖాతాలో వేస్తామని కళ్యాణలక్ష్మి పథకం కింద అదనంగా తులం బంగారం ఇస్తామని మహిళలను మోసం చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆసరా ఫింఛన్లు రెట్టింపు చేస్తామని వృద్ధులను, నిరుద్యోగ భృతి పేరుతో నిరుద్యోగులను, ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి 12 వేలు ఆటో డ్రైవర్లకు 12 వేలు ఇస్తామని కూలీలను కూడా మోసం చేసింది అన్నారుఈసమావేశంలో బిజెపి నాయకులుబొబ్బిలి వెంకటస్వామి గాజుల మల్లేశం కొక్కెర మల్లేష్ యాదవ్ పోరెడ్డి రంజిత్, రుత్త కిషన్ పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని మా ఐ కేర్ ఆప్టికల్స్ లో కోరుట్ల ప్రెస్ క్లబ్,లయన్స్ క్లబ్ విజన్ కేర్ సంయుక్తంగా నేత్రవైద్య నిపుణులు లయన్.ముబీన్ సహకారంతో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.సుమారు 250 మందికి పరీక్షలు నిర్వహించారు వారిలో 52 మందికి కంటిలో పొరలు ఉన్నాయని నిర్దారించారు.వారికి ఉచిత రవాణా భోజన వసతులతో కంటి ఆపరేషన్లు ఉచితంగా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.ఈ శిబిరాన్ని డా.అనూప్ రావు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కౌన్సిల్ మెంబెర్,ముక్కెర చంద్రశేఖర్ కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు,లయన్ పూదరి దత్తాగౌడ్ లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులునేత్రవైద్య నిపుణులు ప్రారంభిం చారు.ఈ సందర్భంగా అంగరి వంశీ కృష్ణ షుగర్ టెస్ట్ కిట్ బహుకరించారు.అందరికి ఉచితంగా షుగర్ టెస్ట్ చేయడం జరిగింది.



## పట్టణంలో ప్రవక్త జీవిత చరిత్రపై క్విజ్ పోటీ లు

**సూర్య- కోరుట్ల**

కోరుట్ల పట్టణంలో ఏజేయం కన్వెన్షన్ హాల్‌లో సర్వెంట్స్ ఆఫ్ ఉమ్మా ఆధ్వర్యంలో ఇస్లామిక్ క్విజ్ పోటీలు ఆదివారం నిర్వహించారు. ఈ పోటీలలో 417 మంది విద్యార్థులు హాజరైనారు. ఈ క్విజ్ లో ఐదో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులు పాల్గొన్నారు. పండితులు ,సంరక్షకుల పర్యవేక్షణలో ఈ పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా హజ్రత్ ముఫ్తీ సయ్యద్ మజర్ అల్-ఖాసిమీ సాహిబ్ నక్షబంది దామత్ బరాకథమ్ అల్-అలియా మాట్లాడుతూ విద్యార్థులు తమ కష్టాన్ని కొనసాగించాలని, కష్టపడి పనిచేస్తే అన్ని రంగాల్లోనూ, అన్ని చోట్లా ముందుంటారని విద్యార్థులకు సూచించారు. అలాగే, ఇలాంటి మతపరమైన క్విజ్ లలో పాల్గొని ప్రవక్త జీవిత చరిత్ర తెలుసుకొని మానవతావాదం, కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలని కోరారు . ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన మేధావులు, సంరక్షకులు, మదర్సాల అధ్యక్షులు, ఉపాధ్యా యులు, జర్నలిస్టులందరికీ కృతజ్ఞతలు తెలిపి అందరూ కలిసికట్టుగా పనిచేస్తే విజయం మీదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు ఎండి రఫీ,ఎండి వాజిద్ ఎండి కరీముద్దీన్ ఎండి రఫీ హైజాక్ అబ్దుల్ రహీం గౌస్ రెహ్మాన్ ముక్తి ముజీబ్ రెహ్మాన్ మౌలానా అబ్దుల్ కరీం మౌలానా ముసాదిక్ సాహెబ్ హఫీజ్ అల్లం ఖాన్ మూలాన అబిద్ ముసవీర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అంటేనే మోసం.

## కంటి శస్త్ర చికిత్సల శిబిరం విజయవంతం

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కు చెందిన పావని కంటి ఆసుపత్రి, ఆపి,రోటరీ క్లబ్ ల ఆధ్వ ర్యంలో ఆదివారం జగిత్యాల నియోజ కవర్గనికి చెందిన నిరుపేదలు 15 మంది కి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసి, ఉచిత కంటి అద్దాలు మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా నేత్ర వైద్యులు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ కంటి చూపును కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్,మాజీ సర్పంచ్ రమణ రావు,ఆసుపత్రి సిబ్బంది,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు...

**సూర్య మెట్‌పల్లి:-**



పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు పట్టణ కాంగ్రెస్ నాయ కులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేక్ ను పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు పెంట ప్రణయ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పూదరి నర్సగౌడ్,మార్గం గంగాధర్, ఖాజా అజీమ్, యం.డి. జాకీర్,జెట్టి లక్ష్మణ్, పొన్నాల ఎల్లేష్,అంజాగౌడ్, నాయిని సురేష్, రాజగోపాల్ పాల్గొన్నారు.

## శక్తి గణపతి సర్కిల్ లిపేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల ప్రదర్శన

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ శక్తి గణపతి సర్కిల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముందస్తు ముగ్గుల ప్రదర్శన కార్యక్రమాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాలనీ మహిళలు రంగురంగుల కలర్స్ తో ముగ్గుల ను వేసి తమ ప్రతిభను చాటుకున్నారు.. అనంతరం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సతీమణి రాధికా సంజయ్ , ప్రముఖ వైద్యులు డాక్టర్ మైత్రి జైపాల్ రెడ్డి లుముగ్గుల ప్రదర్శనలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో శక్తి గణపతి సర్కిల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
సోమవారం 6 జనవరి 2025



# లక్కమారికాపు సంఘం గ్రామ శాఖ అధ్యక్షునిగా మల్లారెడ్డి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామపంచాయతీ పరిధిలో గల ఊషన్నపల్లి లక్కమారి కాపు కుల సంగం అధ్యక్షునిగా ముస్కు(దేవయ్య) మల్లారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం రాష్ట్ర ఆ కుల సంఘం ఉపాధ్యక్షులు, గౌరవ అధ్యక్షులు మాజీ సర్పంచ్ కొనుకటి మల్లారెడ్డి ఆధ్వర్యం లో కుల సంఘం సభ్యులు సమావేశ మయ్యా ఓరు. ఈ సమావేశంలో నూతన అధ్యక్షులుగా ముస్కు (దేవయ్య) మల్లారెడ్డి, ఉపాధ్యక్షులుగా అనుముల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అనుముల చంద్రయ్య, సహాయ కార్యదర్శిగా ఆవుల (బక్కల) రామన్న, కోశాధికారిగా ముస్కు (దండ) రామన్న, ముఖ్య సలహాదారులుగా ముస్కు (డిగ్రీ) తిరుపతి, ముస్కు అంజయ్య, ముస్కు కొండయ్య, అనుముల (ట్రాక్టర్) రాజిరెడ్డి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో నూతనంగా ఎన్నికైన లక్కమారికాపు కుల సంఘం అధ్యక్షులు ముస్కు మల్లారెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో గ్రామంలోని లక్కమారి కాపు కుల బాంధవులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే లక్కమారి కాపు జిల్లా రాష్ట్ర స్థాయి సమావేశాలలో పాల్గొని కుల అభివృద్ధికి తోడ్పడతానని, తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. గ్రామంలోని కాపు సంఘం సమస్యలు సంగం దృష్టికి తీసుకువచ్చినచో సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో లక్కమారి కాపు కుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పేదవారిని ఆదుకోవడమే మనందరి విధి

**సూర్య సెంటినరీ కాలనీ**



ప్రతి పేదవారిని ఆదుకోవడమే మనం దరి విధి అని కమాన్ పూర్ లయన్ క్లబ్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి సత్య సాయి సేవ సమితి జిల్లా కన్వీనర్ నూక రమేష్ అన్నారు. ఆదివారం కమాన్ పూర్ మండల కేంద్రంతో పాటు తదితర ప్రాంతాల్లో లయన్స్ క్లబ్ మరియు సత్యసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు అమృత కళశాలు అనగా బీదవారికి నెలసరి బియ్యం తదితర వస్తువులను నెల గాసం అందజేశారు. మొదటి ఆదివారం 16 మందికి నిత్యావసర సరుకులు అందజేయడం జరుగుతుంది. సుమారు 22 వేల రూపాయల విలువ గల నిత్యావసర వస్తువులు వేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పేదవాడు కడుపు ఆకలితో ఉండకుండా మా సాయి శక్తుల వారికి అందజేయడం జరుగుతుందని అన్నారు. అలాగే మరి కొంతమంది బీదవారికి సైతం అందజేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సత్య సాయి కన్వీనర్ నూక రమేష్, లైన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి, లయన్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, సదాశయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, బుగ్గజి, తాటిపాముల శ్రీనివాస్, కందికట్ల భాస్కర్, లయన్ అనవేన లక్ష్మీ రాజు, లయన్ జబ్బర్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్టీయూసీ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి

**సూర్య సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీలో ఐఎన్టీయూసీ ఆర్జీ-3 ఏరియా క్యాలెండర్ ను తెలంగాణ రాష్ట్ర ఐటీ, ఇండస్ట్రియల్ మినిస్టర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు-2025 తెలుపుతూ సంవత్సరంలో అందరూ కూడా ఆయురారోగ్యాలతో ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ సంతోషంగా ఉండాలని, కొత్త గనులతో పాటు నూతన రిక్రూట్మెంట్ తో యువతకు ఉద్యోగాలు వచ్చే విధంగా, అదే విధంగా కాంట్రాక్టు కార్మికులకు మెరుగైన వేతన సవరణ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కార్యదర్శి ఎల్లంకి రామారావు, బ్రాంచ్ కార్యదర్శులు సత్రం సమ్మయ్య, నరెడ్ల శ్రీనివాసరావు, ఫిట్ కార్యదర్శులు రామీల మనోహర్, మందల కొమురయ్య, బ్రాంచ్ అసిస్టెంట్ కార్యదర్శులు పివి గౌడ్, సందెల కుమార్, ఫిట్ కార్యదర్శి సర్వన్, గిరవైన కొమురయ్య, వి.సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## గుండారం రిజర్వాయర్‌ను మినీ ట్యాంక్ బండ్‌గా ఏర్పాటు చేయాలి

**సూర్య సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని గుండా రం రిజార్వాయర్ నాలుగు మండలా లకు ( కమాన్ పూర్, రామగిరి, ముత్తారం, మంథని) వరప్రదాయినిగా విరాజిల్లుతుంది. ఎంతో ప్రాధాన్యత కలిగిన గుండారం రిజర్వాయర్ ను మినీ ట్యాంక్ బండ్ గా మార్చే విధంగా నిధులు మంజూరు చేసి కృషి చేయాలని కోరుతూ.. గుండారం తాజా మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు ఆధ్వర్యంలో రాష్ట్ర ఐ. టి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ఆదివారం కమాన్ పూర్ మండల కేంద్రంలో పర్యటించిన సందర్భంగా వినతి పత్రం అందజేశారు.గుండారం రిజర్వాయర్ మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేయడం వల్ల మంథని నియోజకవర్గంలోని ప్రజలకు కాకుండా పరిసర ప్రాంతాల నుంచి పర్యాటకులు సందర్శించనున్నారని పత్రిక ప్రకటనలో వెల్లడించారు.

## 5 కిలోమీటర్ల నడక పోటీలో కాంస్య పతకం పొందిన కాంటేవాడ రాధ

**సూర్య సెంటినరీ కాలనీ**



హైదరాబాద్ లోని గచ్చిబౌలి జిఎంసి బాలయోగి స్టేడియంలో జరుగుతున్న 11వ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్ స్టేట్ ఛాంపియన్షిప్ పోటీల్లో ఐదు కిలోమీటర్ల నడక పోటీ మహిళల విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలో పెద్దపల్లి జిల్లా తరపున పాల్గొన్న 8వ కాలనీకి చెందిన కాంటేవాడా రాధ (48) తృతీయ స్థానంలో నిలిచి కాంస్య పతకం పొందింది. ఐదు సంవత్సరాల నుండి అథ్లెటిక్ గా రాణిస్తున్న రాధా మాట్లాడుతూ తన భర్త కాంటివాడ బుగ్గాజి సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ లో ఉద్యోగం నిర్వహిస్తున్నారని, అతని ప్రోత్సహంతో గత రెండు సంవత్సరాల నుండి రాష్ట్ర స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొంటున్నానని తెలిపారు. తనను ప్రోత్సహిస్తూ అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఆర్.ప్రభు కుమార్, పెద్దపల్లి జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు గజెల్లి పురుషోత్తం, కళ్లెం మహేందర్ రెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్‌ను కలిసిన సింగరేణి అధికారులు

**సూర్య సెంటినరీ కాలనీ**



సింగరేణి అటవీ శాఖ అనుమతులకు సహకరించాలని కోరుతూ హైదరాబాద్ లోని ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ సువర్ణ ను సింగరేణి అధికారులు కలిశారు. డైరెక్టర్(పా) జి.వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్టేట్స్ జిఎం నలజాల రాధాకృష్ణ తదితరులు కలిసి సమస్యల ను కలిశారు. సింగరేణి సంస్థ కు అటవీశాఖ భూములతో కొన్ని ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.

## కమాన్ పూర్ గ్రామ పంచాయతీని మేజర్ గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలి

**సూర్య సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ గ్రామ పంచాయతీని మేజర్ గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని ఇది గ్రామ ప్రజల ఆకాంక్షను తెలియజేస్తూ.. రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదివారం కమాన్ పూర్ మండల పర్యటనకు వచ్చిన సందర్భంగా గ్రామ ప్రజల తరుపున వివిధ రాజకీయ పార్టీల నాయకులు సంయుకగా వినతి పత్రం అందజేశారు. ఈ వినతి పత్రంతో పాటు సుమారు 350 మంది సంతకాల సేకరణతో మంత్రి శ్రీధర్ బాబు కి వినతి పత్రాన్ని అందజేశారు. చిన్న గ్రామ పంచాయతీలు నిధుల కొరతతో కొట్టుమిట్టాడుతున్నాయని,. కమాన్ పూర్ గ్రామ పంచాయతీ నుండి ఇప్పటికే సిద్దిపల్లె, శాలపల్లె, బుర్రకాయల పల్లెలతో సిద్దిపల్లె గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసి కమాన్ పూర్ గ్రామ పంచాయతీ విస్తీర్ణాన్ని కుదించడం జరిగిందన్నారు. మళ్ళీ మరోమారు కిష్టంపల్లె, బాపూజీ నగర్, పిల్లిపల్లె లతో కలిపి కిష్టంపల్లె నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటుకు ప్రతిపాదనలు వెళ్లిన సందర్భంలో, కమాన్ పూర్ గ్రామపంచాయతీకి అనుకోని ఉన్న కిష్టంపల్లె ని గ్రామపంచాయతీ చేయడం వలన అనేక రకాల ఇబ్బందులు తలెత్తుతాయని, శ్రీధర్ బాబుకి విన్నవించారు. ఈ కార్యక్రమంలో కుక్క చంద్రమౌళి, మచ్చగిరి రాము, జంగపల్లి శ్రీనివాస్, మల్లారపు అరుణ్ కుమార్, జంగపెల్లి అజయ్, పోతుల కుమార్, తదితరులున్నారు.

## యూట్యూబర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



తెలంగాణ యూట్యూబర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతినెల మొదటి ఆదివారం నిర్వహించే సమా వేశం సందర్భంగా మార్బల్ అండ్ టైల్స్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన కల్లపల్లి రవిని ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పెద్దపల్లి పట్టణ బిజెపి అధ్యక్షులు కావేటి రాజగోపాల్, తెలంగాణ యూట్యూబర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు మంద భాస్కర్ యాదవ్, కోశాధికారి పసులేటి సదయ్య, జిల్లా అధ్యక్షులు బొడ్డుపల్లి రామ్మూర్తి, మార్కు లక్ష్మణ్, ధర్మేందర్, కృష్ణ, రమేష్, మహమ్మద్ బాబా, సలేంద్ర రాజన్న, సతీష్, జయదేవ్, మల్లన్న, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి అమర్ చంద్ కల్యాణ మండపంలో 1998-99 సంవత్సరం పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యకమానికి సిద్దార్థ సెకండరీ పాఠశాలలో బోదించిన ఉపాధ్యాయులు బాదం రమేష్, మాలకొండయ్య, వెంకటస్వామి, శ్రీనివాస్, సుప్ర పసన్న, రమేష్, అహ్మది భేగం హాజరై మాట్లాడారు. విద్యార్థి దశ నుంచి మీరు అన్ని రంగాల్లో సెటిలయ్యారని ఆకాంక్షించారు. మంచి లక్ష్యణాలను అలవర్చుకొని పూర్వ విద్యార్థుల్లో ఎవరికైనా పిల్లలను చదివించే స్తొమత లేని వారికి మీవంతు సహకారాలు అందించాలని సూచించారు. పూర్వ విద్యార్థి ఆంజనేయులు నృత్యం చేసి అలరించారు.ఈ కార్యక్రమం లో సుమారు 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలపండి

## - చిగురుమామిడిలో కలబృందానికి ఘన స్వాగతం పలికిన ఎమ్మార్పీఎస్ నాయకులు.
## - ఫిబ్రవరి 7న డప్పుల దరువుతో మాదిగల సత్తా చాటుదాం.

**సూర్య చిగురుమామిడి**



చిరుమామిడి మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన మాదిగ సన్నాహక సమావేశంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని కోరుతూ లక్ష డబ్బులు వెయ్యి గొంతుకలతో ఫిబ్రవరి 7న జరిగే కళా నాయకుల కావత్ విజయవంతం చేయడానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మాదిగ కుటుంబం నుండి ఇంటికి ఒక్కరు చొప్పున డబ్బులు దరువుతో బయలుదేరి వర్గీకరణకు సంఘీభావం తెలపాలని రాష్ట్ర కోఆర్డినేటర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి రామంచ భరత్ మాదిగ పిలుపునిచ్చారు.ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు,వెయ్యి గొంతుల హైదరాబాద్ లో జరిగే మహాకళ ప్రదర్శన విజయవంతం చేయడంలో చిగురుమామిడి మండల కేంద్రానికి విచ్చేసిన వెయ్యి గొంతులు,లక్ష డప్పుల కళా బృందానికి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దొబ్బల బాబు ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం ఎమ్మార్పీఎస్ చిగురుమామిడి మండల అధ్యక్షులు దొబ్బల బాబు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా సమన్వయ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ రామంచ భరత్ హాజరై మాట్లాడుతూ భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన తర్వాత కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ చేయకుండా మాదిగలకు తీవ్ర అన్యాయం చేస్తుందని దానికి నిరసనగా మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఫిబ్రవరి 7న కళాకారుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహోత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి 30సంవత్సరాల మాదిగల చిరకాల ఆకాంక్షను నెరవేర్చాలని కోరారు,లేని పక్షంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దొబ్బల బాబు,జిల్లా అధ్యక్షులు అంబాల ప్రభాకర్,బోయిని సమ్మయ్య,కళామండలి మహిళా నాయకురాలు దండు వరలక్ష్మి, సౌందర్య,ఎమ్మెస్పీ సీనియర్ నాయకులు కాథ మల్లయ్య,ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు చెంచల నవీన్,ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఎడెల్లి సంపత్,ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిల్లాల రమేష్,ఎంఎస్పి సీనియర్ నాయకులు ఆది మల్లయ్య,ఎమ్మార్పీఎస్ చిగురుమామిడి మండల నాయకులు కాత తిరుపతి, జిల్లాల నాంపల్లి, ఎంఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కనకము గంగ నరేష్,ఎమ్మార్పీఎస్ నాయకులు బోయిని శ్రీనివాస్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ప్రతి గ్రామం నుండి డబ్బుతో పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని దెబ్బల బాబు కోరారు.

## డైరీ వలన ఏర్పడే సమస్య పరిష్కరిస్తామని బోర్డు హామీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కాలుష్య నియంత్రణ మండలి కార్య లయంలో కరీంనగర్ డైరీబాధితులు గత సంవత్సరం నవంబర్ 8 రోజు బోర్డు మీటింగ్లో తెలిపిన విధం గా ప్రతి రోజు డైరీ నుండి విలు వడే పొగతో, వాయు కాలుష్యం, జల కాలుష్యం గురించి పూర్తిగా వివరించడం జరిగినది.మరలా రెండొవ సారి కాలుష్య నియంత్రణ మండలి బోర్డు మీటింగ్ లో చైర్మన్ గుగులోతు రవినాయక్ డివిజన్ నుండి వచ్చిన గణేష్ వీధి, వినాయక నగర్ కాలనీ నుండి వచ్చిన వారితో ఈ నేల చివరి వరకు మీ సమస్య పరిష్కారం అవుతుందని డైరీ వలన మీరు ఇబ్బంది పడే సమస్య మా దృష్టికి వచ్చింది అట్టి సమస్యను వెంటనే పరిష్కారం చేస్తామని డైరీ వారితో వ్రాత పూర్వకంగా తీసుకున్నామని హామీ ఇచ్చారు. డైరీ యాజమాన్యంకు నిర్లక్ష్యం చేస్తున్నదుకు వార్నింగ్ ఇచ్చామని తెలుపారు.

## ఏలూరులో జరిగిన 33వ వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఏలూరులో జరిగిన 33వ వాకర్స్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ లో 2025 సమావేశం లో ప్రమాణ స్వీకారోత్సవంజరిగింది. ఈ కార్యక్రమంలో 19 జిల్లాల , 303 డిస్ట్రిక్ట్ వాకర్స్ ఇంటర్నేషనల్ వరంగల్ ఏరియా - 3 లో ఎన్నికైన వారు ఎవిపి గా తడక కుమారస్వామి గౌడ్, గవర్నర్ గా కురాకుల భారతి, రీజియన్ కౌన్సిలర్ గా చింతం సారంగ పాణి, ఎలక్ట్ గవర్నర్ గా పుల్లూరి శ్రీనివాస్ గౌడ్, చీఫ్ కో ఆర్డినేటర్లుగా జంగ గోపాల్ రెడ్డి,దేశిని లక్ష్మీనా రాయణ గౌడ్ లు ఎన్నికైనారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారు 304 డిస్ట్రిక్ట్ కరీంనగర్ నూతన కేంద్రంగా ఏర్పాటు ప్రతిపాదన ఆమోదించ డానికి కృషి చేస్తామని, ఏరియా -3 వరంగల్ జోన్ లో 100 వాకర్స్ అసోసియేషన్ల అనుబంధం కలిగిన 303 డిస్ట్రిక్ట్ వాకర్స్ ఇంటర్నేషనల్ బలోపేతం చేయాలని వీటి ద్వారా ఆరోగ్యం - మహాభాగ్యం నడవండి - నడిపించండి అనే సందేశం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఆరోగ్యవంత మైన సమాజాన్ని నిర్మించడం తద్వారా సేవా కార్యక్రమాలు పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారందరికీ శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా ప్రతినిధులు సుధాకర్ రావు, జగదీశ్వర్ గౌడ్, రవీందర్ రమణా రెడ్డి, గౌతంరెడ్డి, వెంకటరెడ్డి, కిషన్రావు, రవీందర్ రెడ్డి, కెసి.మూర్తి, రఘునందన్, తిరుపతి, అశో క్ సుమన్, వెంకటేశ్వరరావు, నర్సయ్య, లక్ష్మయ్య ఉమ్మడి జిల్లాలోని 37 వాకర్స్ అసోసియేషన్ల అధ్యక్ష కార్యదర్శులు, ట్రెజరర్స్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబుకు అంబీరు శ్రీను ఆత్మీయ సత్కారం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలో రాష్ట్ర, ఐ. టి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు అంబీరు శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సయ్యద్ సయీద్ అన్వర్ తో కలిసి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పరిషత్ కో - ఆప్షన్ సభ్యులకు ఎం. డి ముస్తాక్ అహ్మద్ తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి అమర్ చంద్ కల్యాణ మండపంలో 1998-99 సంవత్సరం పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యకమానికి సిద్దార్థ సెకండరీ పాఠశాలలో బోదించిన ఉపాధ్యాయులు బాదం రమేష్, మాలకొండయ్య, వెంకటస్వామి, శ్రీనివాస్, సుప్ర పసన్న, రమేష్, అహ్మది భేగం హాజరై మాట్లాడారు. విద్యార్థి దశ నుంచి మీరు అన్ని రంగాల్లో సెటిలయ్యారని ఆకాంక్షించారు. మంచి లక్ష్యణాలను అలవర్చుకొని పూర్వ విద్యార్థుల్లో ఎవరికైనా పిల్లలను చదివించే స్తొమత లేని వారికి మీవంతు సహకారాలు అందించాలని సూచించారు. పూర్వ విద్యార్థి ఆంజనేయులు నృత్యం చేసి అలరించారు.ఈ కార్యక్రమం లో సుమారు 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## కోలేటి కుటుంబానికి మంత్రి పరామర్శ

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన కమాన్ పూర్ మండల ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షుడు కోలేటి మారుతి తల్లి సుశీలమ్మ ఇటీవల మృతి చెందింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఐ. టి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదివారం మారుతి తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అంతకు ముందు స్వర్గీయ సుశీలమ్మ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.

## సాంప్రదాయాలను ఆకట్టుకునే ముగ్గుల పోటీలు

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం లంబాడిపల్లె గ్రామంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు మహిళా సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను ఆదివారం పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ పోటీల్లో మహిళలు 13మంది పోటీలో పాల్గొని సాంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా ముగ్గులు వేసి తమ ప్రతిభను చాటారు. మహిళలు వేసిన ముగ్గులు గ్రామస్తులు ఎంతగానో ఆకట్టుకొని ఆలోచింపజేశాయి.ఇందులో మొదటి బహుమతి వేముల రోజా, రెండవ బహుమతి కయ్యం మౌనిక,మూడో బహుమతి ఆది పూజిత,నాలుగో బహుమతి ఎనగందుల అక్షిత,ఐదవ బహుమతి కయ్యం శ్రీనిక బహుమతులను గెలుచుకున్నారు.గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు గడ్డం శ్రీలత,వివోఏ వడియాల కవిత,మహిళలు గంజి మనవ్వ, వేముల పద్మ,చెందబోయిన మంజుల,నాయకపు హేమ, కొక్కుల మమత,దాసరి పూజ, ఆది మంజుల తదితరులు పాల్గొన్నారు.ఈ ముగ్గుల పోటీలలో పాల్గొన్న వారందరికీ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చందబోయిన సంపత్ యాదవ్ బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయుడు ముద్రకోల మురళి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చందబోయిన సంపత్ యాదవ్,పాలకేదనం చైర్మన్ ఐరెడ్డి అనంతరెడ్డి,ఐరెడ్డి రాజిరెడ్డి, చందబోయిన రాజు,హనుమన్ల కనకారెడ్డి,చందబోయిన పరశురాములు యాదవ్,చందబోయిన రాజు వేముల సత్యనారాయణ,ఫీల్డ్ అసిస్టెంట్ బండారిపల్లి రాజు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




టీఎస్ యుటిఎఫ్ మరియు ఎంఎస్ టిఎఫ్ నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ ను మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనా రాయణ ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద మౌలిక సౌకర్యాలు కల్పించిందని,డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేసిందని, ఉపాధ్యాయులకు బదిలీలు పదోన్నతులు చేపట్టిందని,ఇటీవలే మెస్ చార్జెస్ సైతం పెంచిందన్నారు. విద్యారంగ అభివృద్ధికి,విద్యార్థుల సంక్షేమం పట్ల ప్రభుత్వ చొరవను యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు భూపేం దర్ కౌర్,జిల్లా కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్, వేణు కుమార్,సురేష్ కుమార్,తిరుపతి, సారయ్య,రత్నాకర్ లు హర్షం వ్యక్తం చేసి ఎమ్మెల్యేకు,ప్రజా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

## నేత్రదానం చేసిన భవాని ధన్యురాలు

**సూర్య, హుజురాబాద్**



తను మరణించిన తన చూపు ఇతరులకు ప్రయోజనం కలగాలని భావించి నేత్రదానం చేసిన గౌరీశెట్టి భవాని ధన్యురాలని సదాశయ ఫౌండేషన్ సభ్యులు, పలువురు అతిథులు అభిప్రాయపడ్డారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్ లో ఇటీవల మృతి చెందిన నేత్రదాత గౌరీశెట్టి భవాని సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా పలువురు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ మచ్చగిరి నరహరి మాట్లాడుతూ మనం మరణించినప్పటికి అవయవదానం, నేత్రదానం చేయడం వల్ల ఇతరులకు ప్రాణాలు అందించిన వ్యక్తులు అవుతామని అన్నారు. అవయవ దానానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని మరో వ్యక్తికి జన్మనివ్వాలని కోరారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన భవాని భర్త శ్రీనివాస్ కు, కూతురు సాయి సంయుక్తకు జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో గర్రెపల్లి వెంకటేశ్వర్లు, చిటికేసి శివానందయ్య, చిదురాల శ్రీనివాస్, ముత్యాల జగదీశ్వర్, వంగల రమేష్, కాసం నాగరాజు, రావికంటి రాజేందర్, సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, క్యాస ఉపేందర్, శోభారాణి, రమాదేవి, జ్యోతి, సాయి, లఖన్, నీతూ తదితరులు పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన టిఎన్జీవో నాయకులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



స్థానిక టీఎన్జీవోల సంఘ భవనంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా వ్యవసాయ శాఖ వారి, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం వారి టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా టిఎన్జీవోల జిల్లా అధ్యక్షులు మరియు ఎంప్లాయిస్ జేఏసి చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి సభ్యులందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో వారు సంఘానికి సంఘ కార్యక్రమాలకు కట్టుబడి సంఘటితంగా ఉండి ఉద్యోగుల సమస్యలపై పోరాడుతూ సంఘానికి, సంఘ సభ్యులకు చేయూతను అందిస్తూ క్రమశిక్షణతో ఉండి అటు ఉద్యోగానికి ఇటు సంఘానికి జవాబుదారీగా పనిచేయాలని కోరడం జరిగింది. ఇది సర్వీస్ యూనియన్ అని ఎలాంటి లాభాపేక్ష లేకుండా సేవ చేసే వారి నాయకులవుతారని నాయకుడి కోసం ఎదురు చూడవలసిన అవసరం లేదని బాధ్యత తీసుకొని పని చేస్తే మనమే నాయకులవుతామని అన్నారు. అదేవి ధంగా లూయిస్ బ్రెయిలీ వారి జన్మదిన సందర్భంగా బ్లైండ్ ఉద్యోగులకు సంబంధించిన కార్యక్రములో పాల్గొని వారికి కూడా సహకారమంది స్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల సంఘం అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి సంగేం లక్ష్మణ్ రావు కేంద్ర సంఘం నాయకులు రాగి శ్రీనివాస్ సర్దార్ హర్మీంధర్ సింగ్ కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి సహధ్యక్షులు ఓంటేల రవీందర్ రెడ్డి టౌన్ అధ్యక్షులు రాజేష్ భరద్వాజ్ వ్యవసాయ శాఖ అధ్యక్షుడు హరికృష్ణ కార్యదర్శి లవ కుమార్ నాయకులు భూమయ్య మల్క రాజేశ్వరరావు బోనాల రవి కరుణాకర్ షేక్ అంజద్ గాజుల రవి శేషగిరి పూర్ణచందర్ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు శంకర్ అరుణ విజయ్ బేగ్ బ్లైండ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గురు ప్రసాద్ సెక్రటరీ జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట పట్టణ,మండల కాంగ్రెస్ అధ్యక్షుల నియామకం

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పట్టణ,మండల, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల నియా మకం ఆదివారం జరిగింది జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారా యణ,వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి,హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ లు నియామక ఆదేశాలు జారీ చేశారు.నూతనంగా నియమించబడ్డ అధ్యక్షులకు నియామక పత్రాలను అందజేశారు జమ్మికుంట పట్టణ అధ్యక్షుడిగా సుంకరి రమేష్, మండల అధ్యక్షుడిగా వీరమనేని పర్శరామ రావు, నియమితులైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీని నమ్ముకొని,పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతీ కార్యకర్తను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని, రాబోయే రోజుల్లో పార్టీ కోసం పనిచేసిన ప్రతీ ఒక్కరికీ తగిన గుర్తింపు ఇస్తామని,కార్యకర్తలను కా పడుకుంటా మని,ఎవరు అధైర్యపడొద్దని అంద రికీ అవకాశాలు ఇస్తామని భరోసా ఇచ్చారు.గ్రామ స్థాయిలో పార్టీని బలప రచి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో హుజురాబాద్ నుండి మెజారిటీ స్థాయిలో సీట్లు పొంది ముందుం డాలని కోరారు.ఈ కార్యక్రమం లో పీసీసీ మెంబర్ పత్తి కృష్ణారెడ్డి,హుజు రాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్వరి-స్వామిరెడ్డి,హనుమాన్ దేవాలయ చైర్మెన్ కొలిపాక శంకర్, జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య,సాహెబ్ హుస్సేన్, సొల్లు బాబు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా రఘుపాల్ రెడ్డి

**సూర్య, వీణవంక**



వీణవంక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా వల్భాపూర్ మాజీ సర్పంచ్ ఎక్కటి రఘుపాల్ రెడ్డిని నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేయగా నియామక పత్రాలను హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డిలు అందజేశారు. ఈ సందర్భంగా రఘుపాల్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలిపిస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో మండల అధ్యక్షుడిగా నియమించిన మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, హుజురాబాద్ ఇంచార్జి ప్రణవ్, జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, ఎండి. సాహెబ్ హుస్సేన్, పంజాల సతీష్ గౌడ్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, పొరెడ్డి తిరుపతి రెడ్డి, చేపూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

**- ఎస్సారెస్పీ కాకతీయ కెనాల్ పరిధిలోని ఎస్కేప్ గేట్ సందర్శన**

**- చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తాం**

**- వొడితల ప్రణవ్**

**సూర్య, వీణవంక**



ఎస్సారెస్పీ కాకతీయ కెనాల్ పరిధిలో ఉన్నటువంటి హుజురాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండలాల రైతులకు సాగునీరు అందిస్తామని, దానికి సంబంధించి ఎస్కేప్ గేట్ కింద కల్వల ప్రాజెక్టు చివరి ఆయకట్టు వరకు నీరందించి రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం మొలంగూర్ క్రాస్ వద్ద ఎస్సారెస్పీ కాకతీయ ప్రధాన కెనాల్ లో గల ఎస్కేప్ గేట్ ను రైతులతో కలిసి ఆయన సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మల్లన్నపల్లి, బ్రాహ్మణపల్లి, వీణవంక, రెడ్డిపల్లి, రామకృష్ణాపూర్, నర్సింగాపూర్, లస్మక్కపల్లి, పోతిరెడ్డి పల్లి, జమ్మికుంట మండలంలోని గోవిందాపూర్, విలాసాగర్ గ్రామాల రైతులకు సాగునీరు అందిస్తామని, అధైర్యపడవద్దని తెలిపారు. సంక్రాంతి తర్వాత రైతు భరోసా పథకాన్ని, అలాగే గుంట భూమిలేని నిరుపేద వ్యవసాయ రైతు కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారని, ఇది రైతులకు శుభవార్త అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అన్ని విధాలా ఆదుకుంటుందని, రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కళ్యాణ మంటప నిర్మాణానికి శంకుస్థాపన

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని శివాలయ ప్రాంగణంలో కళ్యాణ మండపం నిర్మాణానికి ఆదివారం హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందే రాధిక శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థల దాతలైన దామెర వంశీయులు దామెర రాము, దామెర హరికృష్ణ, దామెర అనురాగ్, మంటప నిర్మాణ దాత ఎస్వీఆర్ విద్యాసంస్థల అధినేత గౌరిశెట్టి జగన్ లను అభినందించి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ ప్రతాప తిరుమల్ రెడ్డి, అపరాజ ముత్యం రాజు, టిఆర్ఎస్ నాయకులు గందే శ్రీనివాస్, గాయత్రి బ్రహ్మణ సభ్యులు సురేష్ శర్మ, శ్రీధరాచార్యులు, విశ్వనాథశర్మ, రాకేష్ శర్మ, రాజేశ్ శర్మ, అర్చకులు రాజీవీరు, రాజేందర్, ఆలయాల కమిటి సభ్యులు కోటేశ్వర రావు, యతిపతి అరుణ్, కూమర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో జోరుగా అక్రమ నిర్మాణాలు

**సూర్య కొత్తపల్లి**



కొత్తపల్లి పట్టణంలో రోడ్డు అనుకొని జోరుగా అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు. ఎటువంటి పర్మిషన్లు లేకుండా అనధికారికంగా షెటర్స్ నిర్మిస్తూన్నారు. తక్షణమే వాటిపై విచారణ మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కొత్తపల్లి పట్టణవాసులు కోరుతున్నారు.

## ఉత్తమ సామాజిక మహిళా అవార్డు పొందిన శిరీష

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన అకినపల్లి శిరీష కు ఉత్తమ సామాజిక మహిళా అవార్డు లభించింది. ఆదివారం హైదరాబాద్ లోని సురవరం ప్రతాపరెడ్డి భవన్ లో జరిగిన పండగల సాయన్న 150వ జయంతి సందర్భంగా శిరీషకు ఈ అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ప్రో. కోదండరాం, పలువురు ప్రముఖులు హాజరయ్యారు. శిరీష కు అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## రేకుర్తి ఆసుపత్రికి హై కోర్టు జడ్జి సందర్శన

**సూర్య కొత్తపల్లి**



హై కోర్టు జడ్జి ఇ. వి. వేణు గోపాల్ ఆదివారం లయన్స్క్లబ్ అఫ్ కరీంనగర్ డా. భాస్కర్ మడేకర్ ఉదార నేత్ర వైద్యశాల రేకుర్తి ని సందర్శించారు. వారితో పాటు ట్రస్ట్ కార్యదర్శి ప్రకాశ్ హెూళ్ల, కోల అన్నా రెడ్డి , ముక్క శరత్ కృష్ణ, మ్యడం శివకాంత్, బట్టు వినోద్, ఇతర లయన్ సభ్యులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు. కొండ వేణు మూర్తి చైర్మన్ , జడ్జికి ఆసుపత్రి మొత్తం చూపించి పలు విభాగాలు చూపించడం జరిగింది. ఆసుపత్రి లోని పరికరాలు, శుభ్రతను చూసి అభినందించారు. ఆసుపత్రి పెర్ఫార్మెన్స్ చూసి ముగ్ధులై ఆసుపత్రికి ఒక లక్ష రూపాయలు డొనేషన్ ఇవ్వడం జరిగింది. సైధం తిరుపతి, మలేషియా వాసి, తెలంగాణ మలేషియా అసోసియేషన్ అధ్యక్షులు ఆసుపత్రికి 50000 డొనేషన్ ఇవ్వడం జరిగింది.

## హుజురాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా తిరుపతి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మేకల తిరుపతిని నియమిస్తూ డిసిసి అధ్యక్షులు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లికి చెందిన మేకల తిరుపతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా, నాయకుడిగా పనిచేశాడు. పార్టీ అధికారంలో లేని సమయంలో కూడా పార్టీ అభివృద్ధి కోసం ఆయన కృషి చేశాడు. తిరుపతి కృషిని గుర్తించిన హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి వి. ప్రణవ్ బాబు ఆయనకు ఆదివారం నియామకపు ఉత్తర్వులు అందజేశారు. తిరుపతి నియామకం పట్ల పార్టీకి మంచి రోజులు వస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.

### - మండల అధ్యక్షుడిగా కిరణ్....



హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కనుకుల గిద్దె గ్రామానికి చెందిన కొల్లూరు కిరణ్ కుమార్ ను నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి. ప్రణవ్ బాబు ఉత్తర్వులు అందజేశారు. మూడోసారి పార్టీ పదవి వచ్చిన కిరణ్ ను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ.... పార్టీని నమ్ముకొని, పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని, రాబోయే రోజుల్లో పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు ఇస్తామని, కార్యకర్తలను కాపాడుకుంటామని, ఎవరు అధైర్యపడొద్దని, అందరికి అవకాశాలు ఇస్తామని భరోసా ఇచ్చారు. గ్రామ స్థాయిలో పార్టీని బలపరిచి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో హుజురాబాద్ నుండి మెజారిటీ స్థాయిలో సీట్లు పొంది ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పత్తి కృష్ణారెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు గూడూరి స్వామి రెడ్డి, హనుమాన్ దేవాలయ చైర్మన్ కొలిపాక శంకర్, జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య, సాహెబ్ హుస్సేన్, సొల్లు బాబు, చందమల్ల బాబు పాల్గొన్నారు.

## నిరుపేద మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన చెల్పూరి లక్ష్మి (75) అనారోగ్యంతో శనివారం మరణించింది. ఈ విషయాన్ని అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారికి చల్లూరు గడ్డం కుమారస్వామి గౌడ్ ఫోన్ ద్వారా వారి కుటుంబ పరిస్థితిని తెలియజేయగా ఆదివారం అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో రూ. 5000 అంత్యక్రియల ఖర్చుల కొరకు మృతురాలి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక, అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్, సభ్యులు గడ్డం కుమారస్వామి గౌడ్, తాండ్ర లక్ష్మణ్, ఎలబాక నరేష్, పరిపూర్ణచారి, మొగిళి, ప్రకాష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

-గత పదేళ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించిన బిఆర్ఎస్ పార్టీ

-అభివృద్ధిని చూసి కండ్లలో నిప్పులు పోసుకుంటున్న బిఆర్ఎస్

-బిఆర్ఎస్ అబద్ధపు ప్రచారాన్ని నమ్మి ప్రజలు ఆందోళనకు గురి కావద్దు

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



సూర్య గంగాధర 01

.రైతు సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. రాష్ట్రంలో రైతులకు వ్యవసాయానికి పెట్టుబడి సాయంగా ప్రతి ఎకరానికి రూ. 12 వేలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం హర్ష నీయమన్నారు కాగా రాష్ట్రంలో భూమిలేని కూలీలకు కూడా రూ. 12 వేలు ఇవ్వాలని సీఎం ప్రకటించారన్నారు జనవరి 26వ తేదీ నుండి ఈ పథకం పూర్తిస్థాయిలో అమలు అవుతుందన్నారు. గత పది ఏళ్లు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన బి.ఆర్ఎస్ ప్రభుత్వం, కెసిఆర్ రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించారన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థికంగా దోపిడీ చేసి లక్షల కోట్ల అప్పుల్లో తెలంగాణ రాష్ట్రాన్ని ముంచిదన్నారు. రైతుకు చేదోడు వాదోడుగా ఉండాలని సదుద్దేశంతో ప్రభుత్వం రైతు భరోసా క్రింద ఆర్థిక సాయాన్ని పెంచిందన్నారు.గత పది ఏళ్లలో ప్రజలు కండ్లు కాయలు కాచేలా ఎదురుచూసిన కెసిఆర్ ప్రభుత్వం ఒక్కటంటే ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందజేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను ఇప్పటికే ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు, అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కండ్లలో నిప్పులు పోసుకుంటున్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న అబద్ధపు ప్రచారాన్ని నమ్మి ప్రజలు ఆందోళనకు గురికావద్దన్నారు. రానున్న రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాల రూప కల్పనకు కృషి చేస్తోందన్నారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.. ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి,గంగాధర సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య,రామిడి రాజిరెడ్డి , చొప్పదండి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఒడ్నాల యగ్నేష్, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట సంధ్య , బుర్గు గంగన్న, రోమాల రమేష్, కొల్లిపాక స్వామి,పద్మాల రాజన్న , దోర్నాల శ్రీనివాసరెడ్డి, బట్టు లక్ష్మీనారాయణ,కర్ర విద్యాసాగర్ రెడ్డి, సత్తు కనుకయ్య, మేర్గ కొండయ్య, అట్ల శేఖర్ రెడ్డి, పడతపల్లి కిషన్, బైరి సంపత్ , రుద్ర మల్లేశం, చందు, కరుణాకర్ ,మధు, సతీష్ , మంత్రిలత, కొల ప్రభాకర్, వేముల అంజి, మంత్రి మహేం దర్ ,కుమార్,నవిన్, మ్యాక వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రత.. జీవితానికి రక్ష...

## -ప్రమాదారహిత కమీషనరేట్ గా తీర్చిదిద్దుదాం -రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్

సూర్య-గోదావరిఖని:

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలు కచ్చితంగా పాటించాలని, రహదారి భద్రత జీవితానికి రక్ష అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ కోరారు. జాతీయ రహదారి భద్రత మాసోత్స వాలలో భాగంగా ఆదివారం రామగుండం పోలీస్ కమిషనరేట్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో 5కే రన్ చేపట్టారు. ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించి అనంతరం శాంతి కపోతాలను ఎగరవేసి 5కే రన్ ను జెండా ఊపి ప్రారంభించారు. కమిషనరేట్ పరిధిలోని రెండు జిల్లాలకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బంది తో కలిసి కమిషనరేట్ కార్యాలయం నుండి మున్సిపల్ కార్యాలయం మీదుగా గాంధీ చౌరస్తా వరకు పెద్దఎత్తున 200మంది పోలీస్ అధికారులు, సిబ్బంది తో నిర్వహించిన 5కే రన్ సీపీ స్వయంగా పాల్గొన్నారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలో రహదారుల అభివృద్ధితోపాటు, వాహనాల సంఖ్య భారీగా పెరగడం ద్వారా



నిత్యం ఏదో ఒకచోట రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయని, వీటిని నివారించాలంటే ప్రతి వాహనదారుడు రహదారి భద్రతా నియమాలు కచ్చితంగా పాటించాలని కోరారు. డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వాహనదారులు మాత్రమే వాహనాలు నడపాలని, ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, ఎక్కువ శాతం మంది హెల్మెట్ ధరించకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాల్లో విలువైన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్లు నడిపే వారు విధిగా సీటు బెల్టు పెట్టుకోవాలని, వాహనాలు నడిపే సమయంలో వాహనాలకు సంబంధించిన పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలనీ, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని యువత తాత్కాలిక ఆనందం కోసం ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవ్, చేస్తూ విలువైన ప్రాణాలు పోగొట్టుకోవద్దని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రతి సంవత్సరం అవగాహన చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నప్పటికీ ప్రమాదాలు తగ్గడం లేదని, ప్రజలు మరింతగా చైతన్యవంతులై ట్రాఫిక్ నిబంధనలు పాటించి రహదారి ప్రమాదాల నివారణకు పోలీసు వారికి సహకరించాలని సీపీ విజ్ఞప్తి చేశారు. రామగుం డం కమిషనరేట్ ట్రాఫిక్ పోలీస్ వారు ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనదారులకు రూ.1 3 కోట్ల వరకు జరిమానాలు విధించడం జరిగింది తెలిపారు.రామగుండం కమిషనరేట్ ను ప్రమాద రహిత కమిషనరేట్ గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు. 5కే రన్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందిని పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కమిషనరేట్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, జైపూర్ ఏసిపి ఏ.వెంకటేశ్వర్, ఏఆర్ ఏసిపి లు ప్రతాప్, సుందర్ రావు , ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు అనిల్ కుమార్, సత్యనారాయణ తదితరులతోపాటు కమీషనర్ పరిధిలోని సిఐలు, ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు..

## - నిరంతరం ప్రజాసేవకై పరితపించే నాయకుడు జీవన్ రెడ్డి - సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

యాభై ఏళ్ల రాజకీయ జీవితం నిరంతరం ప్రజాసేవకే అంకితం చేసిన నాయకుడు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అని భవిష్యత్తులో ప్రభుత్వంలో కీలక బాధ్యతలు పొందాలని ప్రజా ప్రభుత్వానికి మరింత సేవలు అందించాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో సిటీ కాంగ్రెస్ కార్యాలయంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ



రాష్ట్ర మంత్రిగా పలుమార్లు ఎమ్మెల్యేగా ఎమ్మెల్సీగా ప్రజల మధ్యలోనే ఉండే నిరాడంబర నాయ కుడు జీవన్ రెడ్డి అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని నరేందర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ష మల్లేశం,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,మామిడి సత్యనారాయణ రెడ్డి, వాడ వెంకట్ రెడ్డి,కుర్ర పోచయ్య,జీడి రమేష్, సలీమొద్దిన్,షబానా మహమ్మద్,ఊరడి లత,ముల్కల కవిత,అస్తపురం తిరుమల, అస్తపురం రమేష్,మూల జైపాల్,జ్యోతి రెడ్డి, మెరాజ్,షెహెన్షా,అష్రఫ్,అజ్మత్, మహమ్మద్ భారీ,ఇమామ్,రాజ్ కుమార్, నదీమ్, బషీర్, మాసుమ్ ఖాన్,బషీర్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటీజేన్లకు అండగా ఉంటా

- ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి.

సూర్య జగిత్యాల



సీనియర్ సిటీజేన్లకు అండగా ఉంటానని, వారి సమస్యల పరిష్కారానికి తోడ్పాటు అందిస్తానని ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి అన్నారు.ఆదివారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షు డు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి పుష్పగుచ్చం అందించి,శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ 2025 క్యాలెండర్లను, డైరీలను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆవిష్కరించారు.సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ పురుష వృద్ధులకు ఆంధ్రప్రదేశ్ వలె తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ బస్సు ఛార్జీల్లో 50 శాతం రాయితీని తెలంగాణ ప్రభుత్వం కల్పించాలని,సీనియర్ సిటీజేన్స్ కు ప్రత్యేకంగా ప్రభుత్వ శాఖ ఏర్పాటు చేయాలని వృద్ధాశ్రమాలు లేని జిల్లాల్లో ప్రభుత్వం తరపున వృద్ధాశ్రమాలు ఏర్పాటు చేయాలనే తదితర సమస్యల పరిష్కారం కోసం సాయం చేయాలని ఎమ్మెల్సీ కి విన్నవించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వేల్పుల ప్రకాష్ రావు,ఉపాధ్యక్షుడు పి.హన్మంత రెడ్డి,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు,నాయకులు దిండిగాల విఠల్, ఎం.డి.ఇక్బాల్,సయ్యద్ యూసుఫ్,నారాయణ,యాకూబ్ హుస్సేన్ ,ఎం.డి .జాఫర్, బొబ్బటి కరుణ,తదితరులు పాల్గొన్నారు.

# పారమిత పాఠశాల "విజ్ కిడ్ 2024-25 కాంటెస్ట్" కి విశేష స్పందన

సూర్య కరీంనగర్ ప్రతినిధి



స్థానిక పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన విజ్ కిడ్ కాంటెస్ట్ కి విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుండి విశేష స్పందన లభించింది. ఈ కాంటెస్ట్ ని 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న పారమితేతర విద్యార్థులకు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా కరీంనగర్, వరంగల్, జగిత్యాల, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలలోని వివిధ పాఠశాలల నుండి 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు గల దాదాపు 1400 కి పైగా విద్యార్థులు ఈ పరీక్ష ని రాశారు. ఈ సందర్భంగా పరీక్షకు హాజరైన వివిధ పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాలలో జరిగే వివిధ కార్యక్రమాలను, పారమిత పాఠశాల విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సాధించిన విజయాలను గురించి చక్కగా వివరించారు.ఈ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రతీ తరగతికి పదిమంది విద్యార్థులకు నగదు బహుమతి, ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు, అన్ని తరగతులకు కలిపి మొత్తం నగదు పురస్కారం 4 లక్షల రూపాయలను అందజేస్తామని పాఠశాలల చైర్మన్ డాఎం ఇ.ప్రసాదరావు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలల చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులలో సమగ్ర అభివృద్ధిని , నేర్చుకోవాలనే ఆసక్తిని,ఆరోగ్యకరమైన పోటీతత్వాన్ని పెంపొందించడానికి, విద్యార్థులలో గణితం, సైన్స్ ప్రతిభను వెలికి తీసే సదుద్దేశంతో ఈ పరీక్ష ను ప్రతీ సంవత్సరం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, రష్మిత, రాకేష్, అనుకర్ రావు, వినోద్ రావు, వి.యు.యం. ప్రసాద్, రమణ, హన్మంతరావు, ప్రిన్సిపాల్ గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# టవర్ కు ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

సూర్య తంగళ్లపల్లి



తాడూరు గ్రామానికి చెందిన కొమరవెల్లి శ్రీనివాస్ గౌడ్(35) గ్రామపంచాయతీ ఆవరణలో ఉన్న టవర్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య లత రెండు సంవత్సరాల కూతురు ఉంది.మృతుని భార్య,గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం కొంతకాలంగా పని లేక ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో, కుటుంబ పోషణ భారంగా మారిందని తీవ్ర మనోవేదన గురై ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు.మృతదేహాన్ని కానిస్టేబుల్ సంపత్ రెడ్డి టవర్ పైకెక్కి మృతదేహాన్ని చాకచక్యంగా కిందికి దింపారు.పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించాలి

## - ఎస్టీయూ డైరీ ఆవిష్కరణలోఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

స్టేట్ టీచర్స్ యూనియన్ కరీంనగర్ 2025 నూతన సంవత్సర డైరీని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తన క్యాంపు కార్యాలయంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన ఎస్టీయు బాధ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్టీయూ సంఘం ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల సాధనలో అనేక దశాబ్దాలుగా ఎనలేని పోరాటం సాగిస్తున్నదని, స్వాతంత్రానికి ముందే ఏర్పడి ఉపాధ్యాయులకు అనేక సౌకర్యాలు కల్పించిన సంఘం ఎస్టీయూ అని వారు అన్నారు విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించాలని పేర్కొన్నారు ఉపాధ్యాయ సమస్యల సాధనలో తన పూర్తి సహకారం అందిస్తానన్నారు. ఈ



కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పిఆర్ శ్రీనివాస్, కట్టా రవీంద్రా చారి రాష్ట్ర బాధ్యులు పిన్నింటి తిరుపతిరావు, సాన కిషన్, కందుకూరి దయానంద్, వెలిచాల వెంకటస్వామి సీనియర్ నాయకులు కరుణాకర్ రెడ్డి జిల్లా బాధ్యులు కోట శ్యామ్ కుమార్, కోట శ్యాం కుమార్ దాసరి సుభాష్, రజాక్ పాషా, కందుకూరి శ్రీనివాస్, లక్ష్మణా చారి, గోలి సతీష్, మేరుగు అంజయ్య, బోళ్ల బత్తిని వెంకటరమణ, తాడూరి మాధవస్వామి, లక్ష్మీరాజం బందెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

**ఎస్ టి యు జిల్లా క్యాలెండర్ ను ఆవిష్కరించిన డాక్టర్ బంగారు స్వామి**

జిల్లా శాఖ నూతన జంత్రి క్యాలెండర్ను డాక్టర్ బంగారు స్వామి రెనీ హాస్పిటల్ లో మధ్యాహ్నం ఆవిష్కరించారు ఉద్యోగ ఉపాధ్యాయులకు మెరుగైన వైద్య సేవలు తమ హాస్పిటల్స్ లో అందిస్తున్నామని వారు పేర్కొన్నారు తమ సంస్థ ద్వారా చేపట్టే వివిధ సేవా కార్యక్రమాలను ప్రజలందరూ వినియోగించుకోవాలని వారు కోరారు. ఎస్టీయూ సంఘం ఉపాధ్యాయ విద్యారంగ సేవలో ముందుంటుందని, మరిన్ని సామాజిక కార్యక్రమాల వైపు ఉపాధ్యాయులు దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, రాష్ట్ర బాధ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ కు ఘన సన్మానం

**సూర్య మేడిపల్లి**



మండలంలోని కల్వకోట గ్రామంలో యాదవ కుల బాంధవులు నూతనంగా నియమితులైన భాధ్యతలు స్వీకరించిన మేడిపల్లి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ కుమార్,డైరెక్టర్ మొబిన్ పాషా లను ఆదివారం రోజు యాదవులు ఘనంగా శాలువాలు కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు యాదవులు ప్రతేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కల్వకోట తాజా మాజీ సర్పంచ్ ఆదే హన్మక్క,మాజీ సర్పంచ్ ఆదే లక్ష్మి రాజం,ఆదే రవీందర్,ఆదే రమేష్,మ్యకల దుబ్బయ్య,ఆదే మహేందర్,తాలూకా రాజం, అంజయ్య,రాచర్ల అంజయ్య, రవితేజ,కమలాకర్,నర్సయ్య,అనంతం సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆటో యూనియన్ ఆర్థిక సహాయం

**సూర్య గంగాధర**



గంగాధర మండలం కారుపాకల పల్లె గ్రామానికి చెందిన మొగిలి రమేష్ ఇటీవల మరణించడంతో గంగాధర మండలం ఆటో యూనియన్ ఆర్థిక సహాయం చేసి ఆదుకున్నారు. మృతుని కుటుంబానికి 50 కేజీలు బియ్యం, ఐదువేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో గంగాధర ఆటో యూనియన్ అధ్యక్షులు గంగాధర పరశురాములు ప్రధాన కార్యదర్శి బత్తిని శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సుద్దాల అశోక్, మల్లేశం, క్యాషియర్ వొళ్లాలా లచ్చయ్య సభ్యులు రవి, ఆంజనేయులు,శ్రీను చందు,తిరుపతి,రమేష్ పాల్గొన్నారు.

## మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా గుండె వైద్య శిబిరం

**సూర్య - కథలాపూర్**




మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్ మెడి కవర్ హాస్పిటల్ సిబ్బంది భూషణ్ రావు పేటలో ఆదివారం ఉచిత గుండె వైద్య శిబిరంను నిర్వహించారు.ఈ శిబిరంలో గుండె సంబంధిత వ్యాధిగ్రస్తులకు టు డి ఈకో, ఈ సీజీ, బిపి, షుగర్ వంటి పరీక్ష లను ఉచితంగా చేసినట్లు మెడికవర్ హాస్పిటల్ వైద్యులు శ్రీకాంత్ తెలిపారు.120 మంది కి పరీక్షలు నిర్వహించగా గుండె ఆపరేషన్ అవసరం ఉన్న వారిని కరీంనగర్ హస్పిటల్ కు సిఫారసు చేశానని చెప్పారు. రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరంలో గ్రామ యువకులచే 40 యూనిట్ల రక్తంను సేకరించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ శిబిరంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పిడుగు సంజీవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎల్లాల ప్రతాప రెడ్డి, గడ్డం శ్రీనివాస రెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు మామిడి పెల్లి శ్రీనివాస రెడ్డి, రెక్కల సంజీవ రెడ్డి, పూంద్ర జనార్దన్ రెడ్డి, లోక శశిధర్ రెడ్డి, గడ్డం శేఖర్ రెడ్డి, పుడుకపు సంతోష్ రెడ్డి, ముసుకు శ్రీనివాస రెడ్డి తదితరులు ఉన్నారు.

## వైభవంగా మల్లన్న పట్నాలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని మూడో వార్డులో మల్లన్న పెద్ద పట్నాలు యాదవ కులస్థులు సాంప్రదాయబద్ధంగా ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవులు తమ ఇండ్లను అందంగా అలంకరించుకోని పెద్ద పట్నాలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బంధు మిత్రులను ఆహ్వానించి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, కౌన్సిలర్ కుమారస్వామి, నాయకులు గందె శ్రీనివాస్, మక్కపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## జనవరి 11న అలశెట్టి రాష్ట్ర సాహిత్య పురస్కారాలు

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లాకు కళాశ్రీ సాహితీ వేదిక ఆధ్వర్యంలో జనవరి12 తెలంగాణ అక్షర సూరీడు స్వర్గీయ అలిశెట్టి ప్రభాకర్ జయంతి వర్ధంతి పురస్కరించుకుని ఒక రోజు ముందు జనవరి 11 శనివారం రోజున ఉదయం 11 గంటల నుండి స్థానిక శివసాయి రెసిడెన్సీలో అలిశెట్టి ప్రభాకర్ రాష్ట్ర స్థాయి పురస్కారాలను అందజేస్తున్నట్లు కళాశ్రీ అధినేత గుండేటిరాజు, ప్రోగ్రామ్ కన్వీనర్ ఏ.వి.ఎన్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటులు బలగం చిత్రం ఫేం బలగం సత్తన్న విచ్చేస్తున్నట్లు తెలిపారు. పురస్కారాల గ్రహీతలు ప్రముఖ కవి, రచయిత డాక్టర్ కల్వకుంట్ల రామకృష్ణ కరీంనగర్, డాక్టర్ పొన్నం రవిచంద్ర కరీంనగర్, రచయిత గాయకులు టి. మురళి మధు కరీంనగర్, ప్రముఖ రచయిత్రి డాక్టర్ రాధ కుసుమ హైదరాబాద్, డాక్టర్ డి. వాణి హైదరాబాద్, మాదారపు వాణిశ్రీ హన్మకొండ లకు ప్రముఖుల చేతుల మీదుగా అందజేస్తున్నట్లు సంధాన కర్తలు మద్దెల సరోజన, అయిత అనిత, లక్కారాజు శ్రీలక్ష్మి, వంగ గీతారెడ్డి, నమిలికొండ సాకేత తెలిపారు. కార్యక్రమానికి కవులు, కళాకారులు అధిక సంఖ్యలోపాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## ఎస్ఎస్ఏ ఉద్యోగుల కొండగట్టు పాదయాత్ర

**సూర్యమల్యాల**




ఉద్యోగ భద్రత కోసం సర్వ శిక్ష అభియాన్ చేపట్టిన రిలే దీక్షలు కొనసాగు తున్నాయి. అందులోఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్ఎస్ఏ ఉద్యోగులు ఆదివారంకొండగట్టుకు పాదయాత్రగా బయలుదేరారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలకు చెందిన ఉద్యోగులంతా దిగువ కొండగట్టు లోని మారుతి టౌన్షిప్ నుండి పాదయాత్రగా కొండగట్టు అంజన్న క్షేత్రానికి బయలుదేరారు. ఎస్ఎస్ఏ ఉద్యోగుల పాదయాత్రకు ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు సంఘీభావం ప్రకటించారు. కొండగట్టు అంజన్న ఆలయంలో స్వామివారి కి వినతి పత్రం అందజేయనున్నట్లు ఈ సందర్భంగా ఉద్యో గులు తెలిపారు. ఈ ర్యాలీలో ఉమ్మడి జిల్లాలోని ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య కొత్తపల్లి**

కొత్తపల్లి మండలం మల్కాపూర్ గ్రామంలో శాలివాహన కుమ్మర యూత్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.అధ్యక్షునిగా ఎనగంటి విజయ్, ఉపాధ్యక్షునిగా గొల్లపెల్లి అరుణ్,ప్రధాన కార్యదర్శిగా ఎనాగంటి శ్రీకాంత్,కోశాధికారిగా గొల్లపెల్లి నవీన్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత వారోత్సవాలు

**సూర్య గన్నేరువరం**




రోడ్డు భద్రత వారోత్సవాలు సందర్భంగా ప్రజలకు హన్మాజిపల్లి స్టేజ్ దగ్గర అవగాహన సదస్సు ఏర్పటు చేయడము జరిగింది.హెల్మెట్ యొక్క ప్రాముఖ్యత గురుంచి, ట్రాఫిక్ రూల్స్ గురుంచి, ప్రమాదాల బారిన పడకుండా ఉండే జాగ్రత్తల గురించి, వాహన లకు ఉండవలసిన పెపర్స్ గురుంచి వివరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో ఎస్ఐ, సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## టి పి టి ఎఫ్ 2025 క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్సీ

**సూర్య జగిత్యాల టౌన్**



తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆదివారం కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చేతుల మీదుగా తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ 2025 సంవత్సరపు వాల్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ విద్యారంగ సమస్యల పరిష్కారానికి తనదైన శైలిలో పోరాటం చేసే సంఘమని కొనియాడారు.317 జీవో బాధితులందరికీ తగిన న్యాయం చేసే విధంగా ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బిల్లుని చెల్లించుటకు సమాయత్తమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ సీనియర్ నాయకులు సూద రాజేందర్,రాష్ట్ర కార్యదర్శి బోగ రమేశ్,రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు గొడుగు రఘుపతి, యాదవ్,జిల్లా అధ్యక్షులు కొక్కుల రామచంద్రం,ప్రధాన కార్యదర్శి ఎడ్ల గోవర్ధన్, జిల్లా నాయకులు కూరగాయల చంద్రశేఖర్, రాచమల్ల మహేశ్, వేముల సుధాకర్, గండి రాజయ్య, ఫక్రుద్దీన్, తొగిటి సుధాకర్, మనోహర్, రాజ మల్లయ్య, గొల్లపల్లి సత్యనారాయణ, విలాసాగరం సంతోష్ కుమార్, గజ్జల లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగం సాధించిన యువకునికి సన్మానం..

**సూర్య మెట్‌పల్లి:-**

ఇటీవల విడుదలైన గ్రూప్ ఫోర్ పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ ఉద్యోగం సాధించి కోరుట్ల ఆర్డీవో కార్యాలయంలో ఉద్యోగిగా బాధ్యతలు చేపట్టిన పట్టణానికి చెందిన ఎనుగందుల శ్రావణ్ కుమార్ గౌడ్ ను పట్టణ గీతా పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు పూదరి సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించి. శ్రావణ్ కుమార్ గౌడ్ తో పాటు తండ్రి శ్రీనివాస్ గౌడ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి సుఖేందర్ గౌడ్, పుల్ల చిన్నయ్య గౌడ్, చిన్న అంజా గౌడ్, ముంజ సత్యనారాయణ, శంకర్ గౌడ్, కిషోర్, ప్రణయ్, జోగినిపెల్లి రాజేశ్వర్ గౌడ్, వన్నెల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టీపీసీ డైరెక్టర్ ను కలిసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

## -కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం, రామగుండం కు నిధులు కేటాయించాలని విజ్ఞప్తి

**సూర్య-గోదావరిఖని:**
ఎన్టీపీసీ లిమిటెడ్ హెచ్ఆర్ విభాగం డైరెక్టర్ అనిల్ కుమార్ జడ్లీ ని ఆదివారం న్యూఢిల్లీలో రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కలిసి ఇక్కడి కాంట్రాక్ట్ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చిం చారు. కాంట్రాక్ట్ కార్మికులకు అన్ని రకాల సదుపా యాలు కల్పిస్తూ రామగుండం నియోజ కవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయి ంచాలని డైరెక్టర్ ను కోరారు. రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్టులో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వయోపరిమితి 60 సంవత్సరాల పేరిట అనేక మందిని తొలగిస్తున్నారని ఇందులో ఫిట్నెస్ ఉన్న కార్మికులకు 65 సంవత్సరాల



పాటు కొనసాగించాలి డైరెక్టర్ ను విజ్ఞప్తి చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు సరియైన వైద్య సౌకర్యాలు అందడం లేదని స్థానికంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేసి కార్మికులకు, వారి కుటుంబాలకు వైద్య సదుపాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కాంట్రాక్ట్ కార్మికుల పిల్లల చదువుల కోసం కార్పొరేట్ తరహాలో ఇంగ్లీష్ మీడియం స్కూలు ఏర్పాటు చేయాలని, కార్మికుల పిల్లలతో పాటు స్థానిక యువత, క్రీడాకారులకు అన్ని రకాల సదుపాయాలతో కలిగి ఉన్న స్టేడియంలో నిర్మించి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఎన్టీపీసీ పరిధిలోని టిఎస్ట్రాన్స్కో కు చెందిన హై టెన్షన్ విద్యుత్ లైన్లను తొలగించాలని రాజీవ్ రహదారి మెయిన్ రోడ్ లో గల సర్వీస్ రోడ్లను రామగుండం తహసిల్దార్ కార్యాలయం వరకు ప్రజల సౌకర్యార్థం పొడిగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ డైరెక్టర్ కు చెప్పుకొచ్చారు.



## మాల జర్నలిస్టుల ఐక్యతే ఎంజెఏ లక్ష్యం

**- ప్రభుత్వం మాల జర్నలిస్టులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి**

**- ఎంజేఏ ఆత్మీయ సమ్మేళనంలో అధ్యక్షుడు నారమల్ల విజయ్**

**సూర్య కరీంనగర్ టౌన్**
మాల జర్నలిస్టుల ఐక్యతే ఎంజేఏ లక్ష్యమని మాల జర్నలిస్టుల అసోసి యేషన్ అధ్యక్షుడు నారమళ్ల విజయ్ కుమార్ అన్నారు. ఆదివారం కరీంన గర్ పట్టణంలోని ఫిలిం భవన్ లో మాల జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్య ంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి మాల జర్నలిస్టులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈసందర్భంగా ఎంజెఏ అధ్యక్షుడు నారమల్ల విజయ్ కుమార్ మాట్లాడు తూ... ప్రభుత్వం మాల జర్నలిస్టులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో మాల జర్నలిస్టులు రాష్ట్రం లోని జర్నలిస్టుల అందరి తరుపున న్యాయమైన డిమాండ్ల కోసం ఉద్యమి స్తామని తెలిపారు. రాష్ట్రంలో ఎన్నో సంవత్సరాలనుండి పలు పత్రికల్లో పని చేస్తున్న మాల జర్నలిస్టులకు, ప్రభుత్వ పథకాలను అందించాలని తెలిపారు. ముఖ్యంగా విద్య, వైద్యం, గృహ నిర్మాణాల్లో ప్రత్యేక వాటాను కేటాయిం చాలని కోరారు. ఇటీవల కాలంలో జర్నలిస్టుల జరుగుతున్న దాడులను ఆయన ఖండించారు. జర్నలిస్టులపై దాడులు జరగకుండా ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలను తీసుకురావాలన్నారు. త్వరలోనే ఎంజేయే భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అనం తరం ఎంజెఏ నూతన అడ్హాక్ కమిటీని ఏర్పాటు చేశారు. ఎంజెఏ నూతన అధ్యక్షులుగా నారమల్ల విజయ్ కుమార్, ఉపాధ్యక్షులుగా జె రాజు, కాయిత శంకర్, ప్రధాన కార్యదర్శి విజయ భాస్కర్, సహాయ కార్యదర్శిగా శంకర్, కోశాధికారిగా కృష్ణ, కార్యవర్గ సభ్యులుగా రాకం కరుణాకర్, కొంపెల్లి శాంతి కుమార్, రాకం సుమన్, చంటి నవీన్,అరుణ్ కిరణ్, తీగల శ్రీనివాస్, తాడం రాజ్ ప్రకాష్, దర్మేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

**- టోర్నమెంటుకు టీ షర్ట్ లు స్పాన్సర్ చేసిన డా.సతీష్**

**సూర్య ఓదెల**




ఓదెల మండల కేంద్రంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ లో ఓదెల గ్రామం నుండి నాలుగు జట్లు పాల్గొంటు న్నాయి. ఈ టోర్నమెంట్లో పాల్గొంటున్నా జట్లకు శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ మాజీ డైరెక్టర్ డా.కనికిరెడ్డి సతీష్ శుభాకాంక్షలు తెలియజేస్తూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి,ఆరోగ్యం, యోగ క్రీడలు, కాంపిటీటివ్ ఎగ్జామ్స్ పై దృష్టి పెట్టాలని, క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలని సూచించారు. అనంతరం ఓదెల గ్రామం నుండి పాల్గొనే అన్ని జట్లకు టీ షర్ట్ లను స్పాన్సర్ చేశారు. ఫ్రెండ్స్ యూత్ టోర్నమెంట్ నిర్వాహకులు చరణ్,ఇమ్రాన్,అజీజ్ టోర్నమెంటుకు అన్ని రకాల ఏర్పాట్లు నిర్వహించినట్లు తెలిపారు. ఈ టోర్నమెంటుకు టీ షర్ట్ లు స్పాన్సర్ చేసిన డా.సతీష్ కి ఓదెల గ్రామ యూత్ ప్రత్యేక అభినందలు తెలియజేశారు.



## మృతుని కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల పరామర్శ

**సూర్య జూలపల్లి**
మండల కేంద్రానికి చెందిన ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యవాహ కొంపల రాజయ్య సోదరుడు కొంపల లచ్చయ్య ఇటీవల మరణించగా ఆయన కుటుంబాన్ని ఆదివారం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి పరామర్శించారు. మృతుని కుటుంబ సభ్యులకు మనోధైర్యం అందించి సానుభూతి తెలిపి విచారం వ్యక్తం చేశారు. ఆయన వెంట బిజెపి మండల అధ్యక్షులు కొప్పుల మహేష్,నాయకులు అమరగాని ప్రదీప్ కుమార్,కళ్లెం దామోదర్ రెడ్డి, మెండే రాజయ్య,కొమ్మ ఐలయ్య,పెద్దోళ్ల ఐలయ్య, మేరుగు కనకయ్య, భూసారపు రవీందర్ గౌడ్,ఆవుల రాజు,కంచి శ్రీనివాస్,గడ్డం మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

## చిత్రలేఖనంలో మండలవాసి గుండు రమణయ్యకు అవార్డు

**సూర్య జూలపల్లి**



మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన చిత్రకారుడు గుండు రమణయ్యకు శరత్ సాహితీ కళా స్రవంతి రజతోత్సవ కరీంనగర్ అవార్డు లభించింది. శరత్ సాహితీ కళాస్రవంతి కరీంనగర్ రజతోత్సవం సంధర్భంగా గత 25 సంవత్సరాలుగా చిత్రలేఖనం, సాహిత్యంలో కృషి చేస్తున్నందుకు ఈ అవార్డుకు ఎంపిక చేశారని రమణయ్య తెలిపారు ఆదివారం కరీంనగర్ శ్రీనివాస హొటల్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహి ంచిన శరత్ సాహితీ కళా స్రవంతి కరీంనగర్ రజతోత్సవం అవా ర్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో రమణయ్యను శాలువాతో సన్మానించి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వెల్దండి నిత్యానందారావు అవార్డు అందించారు. ఈ కార్యక్రమంలో శరత్ సాహితీ కళా స్రవంతి కరీంనగర్ అధ్యక్ష, కార్యదర్శులు సబ్బని లక్ష్మీ నారాయణ,సంకేపల్లి నాగేంద్ర శర్మ తదితరులు పాల్గొనగా మండలంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు,ప్రజా ప్రతినిధులు,పెద్దాపూర్ గ్రామ పేరు ప్రఖ్యాతులు పెంచుతున్న రమణయ్యను గ్రామ యువత, ప్రజలు అభినందించారు.



## నేరస్తులు తమ ప్రవర్తనను మార్చుకోవాలి ఎస్సై రమేష్.

**సూర్య ఓదెల**
పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్, సస్పెక్ట్ లను ఆదివారం రోజు ఎస్సై దికొండ రమేష్ పోలీస్ స్టేషన్ ఆవరణలో లో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వారితో మాట్లాడుతూ వారి జీవన విధానంతో పాటు ప్రస్తుత కుటుంబ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. గతంలో పలు కేసుల్లో నిందితులుగా ఉన్నవారు నేర ప్రవృత్తి విడిచిపెట్టి సత్ప్రవర్తనతో ఉండాలని ఆయన అన్నారు. అలా కాకుండా శాంతి భద్రత లకు విఘాత%శీ% కలిగిస్తూ ప్రజల స్వేచ్ఛ, హక్కుల కు భంగం కలిగిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అట్లే పిడి యాక్ట్ పెట్టేందుకు సైతం వెనుకాడమని ఆయన హెచ్చరించారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి చెడు ప్రవర్తన కలిగిన వ్యక్తులను బైండోవర్ చేయడం వలన వారిపై పోలీసు నిఘా ఉంటుంది కాబట్టి వారి ప్రస్తుత కదలికలు, ప్రవర్తన గురించి విషయాలు తెలుసుకోవడం జరుగుతుందన్నారు. బైండోవర్ కాలంలో ఏదైనా నేరానికి పాల్పడితే జరిమానా తో పాటు జైలు శిక్ష కూడా పడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తనతో మెలగాలని వారిని ఆయన హెచ్చరించారు.



## కోల అన్నారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శచించిన హైకోర్టు జస్టిస్

**సూర్య కరీంనగర్ టౌన్**
అలయిన్స్ క్లబ్, రేకుర్తి కంటి హాస్పిటల్ కమిటి బాధ్యులు, ప్రముఖ ఇంజనీర్ కోల అన్నారెడ్డి తనయుడు మణిపాల్లో ఇంజనీరింగ్ చదువుతున్న కోల అదిత్య అక్కడ జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా ఆదివారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి ఇ. వి. వేణుగోపాల్ అన్నారెడ్డి కుటుంబసభ్యులను పరామర్శంచించారు. శ్రీపురం కాలనీలోని అన్నారెడ్డి నివాసానికి వెళ్లి కోల అదిత్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్ళర్పించి ప్రమాద కారణాలను తెలుసుకుని అన్నారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శంచి, ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కోల లావణ్య, కోల రాంచంద్రరెడ్డి, కోల ప్రసన్నరాణి, కోల అంజనీ, ఎ. రమణ, కర్నె రాజమౌళి, చిందం శ్రీనివాస్, చింతల కిషన్, బొమ్మ రాధాకృష్ణ, ముక్క శరత్కృష్ణ, మ్యాడం శివకాంత్, గట్టు వినోద్, ఉప్పుల అంజనీ ప్రసాద్, కర్బత్తుల సంపత్కుమార్, ముప్పిడి శ్రీనివాస్ బాబు, శ్రీపురం కాలనీ కమిటి బాధ్యులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బోయిన్పల్లి మండలం వెంకట్రావుపల్లి వద్ద గత డిసెంబర్ 26వ తేదీన జరిగిన కారు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు పాలైన మాశెట్టి అశోక్(65) పది రోజులగా కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మరణించారు. ఇదే ప్రమాదంలో మొదటగా మహిళా మృతి చెందగా, వారం రోజుల తర్వాత మరో వ్యక్తి మృతి చెందారు. కారు ప్రమాదంలో ఇప్పటికీ ముగ్గురు చనిపోవడం తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.